THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

7.76 లక్షల తూర్పుపాకిస్తాన్ శరణార్థులకై ఇప్పటికి రూ. 1148.39 లక్షలు వ్యయం

న్యూఢిల్లీ, జులై 7

తూర్పుపాకిస్తాన్ నుండి వస్తున్న కొత్త శరణార్థుల నిమిత్తము జూన్ 21 వరకూ భారత ప్రభుత్వము రూ.1148.39లక్షలు వెచ్చించింది. ఇందులో రూ. 789.85 లక్షలు కేవల సహాయకార్యక్రమాలకై వ్యయమైంది. ఇంకా ఈ శరణార్థుల ప్రవాహము ఆగలేదు. జూన్ 20 నాటికి మొత్తం 776200 మంది భారత దేశానికి వచ్చారు. వీరిలో 9686 మంది పశ్చిమ బెంగాల్ లోను 251097 మంది వివిధ రాష్ట్రాలలోని శిబిరాలలోను, 9500 మంది దండకారణ్యములోను ఉంటున్నారు.

32 సంవత్సరముల అనుభవం
అనేక మందికి బాగుచేసినాము
వరిబీజము (బుడ్డ) బోదబుడ్డ వ్యాధులకు
ఆపరేషన్ లేకుండా బాగుచేయబడును.
వివరములకు: రే అండ్ కో (రిజిస్టర్డు)
ఆసుపత్రి, నయాబస్ డిపోవద్ద,
గౌలిగూడా హైదరాబాద్, ఫోన్: 42870

100486.

సంపుటి 18 సంచిక 180 | హైద్రాబాదు గురువారం 8 జులై 1965 4 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రి. నెం H 92

పటేల్ సమగ్ర భారత నిర్మాణం దేశ చరిత్రలో ప్రధాన ఘట్టం

"కొమ్మెక్కిన రెండుపక్షాలూ దిగిరావాలి"

వీట్నాం సమస్యపై సమితి కార్యదర్శి ఉథాంట్ భావం

జెనీవా, జులై 7

వీట్నాం క్లిష్టతను గురించి రహస్యస్థాయిలో తాను సాగిస్తున్న సంప్రదింపులు చర్చలు ఇంకా పూర్తి కాలేదని ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడ వెల్లడించాడు. నిరాయుధీకరణ సమస్యను గాని, ఇతర ప్రధాన సమస్యల్నిగాని విజయవంతంగా పరిష్కరించేందుకు అనువైన మానసిక వాతావరణం, రాజకీయ వాతావరణం కూడా ఈనాడు ప్రపంచంలో లేవని ఉథాంట్ అభిప్రాయం వెల్లడించాడు.

ఉథాంట్ నేడు విలేకరుల గోష్ఠిలో ప్రశ్నలకుజవాబిస్తూ 17రాజ్యాల సభ్యత్వంగల సమితి నిరాయుధీకరణ సంఘం జెనీవాలో సత్వరం సమావేశమయ్యే అవకాశాలేమీ కనిపించడము లేదన్నాడు. ఈనిరాయుధీకరణ సంఘ సమావేశం గతసెప్టెంబరులో వాయిదా పడ్డాయి.

వీట్నాం యుద్ధంలో చిక్కుకున్న పక్షాలవారికి విజయము లేదా పరాజయమనే విషయాలక్కరలేదు. పూర్తి విజయంగాని పూర్తి పరాజయంగాని ఎలాగూ సంభవించదు. కాబట్టి ఇండోచైనా ప్రాంతంలో శాంతిస్థాపనకు సుస్థిర శ్వాసికిగాను చర్చలు జరగాలి, ఉభయపక్షాలూ కొమ్మెక్కిన కొమ్మల నుండి దిగిరావాలి-అని ఉథాంట్ అన్నాడు.

వీట్నాంసమస్యనుగురించి ఉథాంట్ రేపు పారిస్‌లో ఫ్రెంచి విదేశాంగ మంత్రితోను, రుష్యకారాంనాడు లండనులో కామన్వెల్తు శాంతిసంఘ సభ్యులతోను చర్చలు జరుపనున్నాడు.

... .

వీట్నాం రంగానికి మరో 8వేల అమెరికన్ సైనికుల రవాణా

సైగాన్, జులై 7

వీట్నాంలో వర్షాకాలం ప్రవేశించి వీట్‌కాంగ్ కమ్యూనిస్టు గెరిల్లా దళాలతో యుద్ధం ముమ్మరించి పరిస్థితుల్ని తట్టుకోడానికి అమెరికా మరో 8వేల మంది కాలాళ్ళ సైనికుల్ని సైగాన్‌కు పంపించింది. వీరు నేటి ఉదయం ఇక్కడికి చేరడం మొదలైంది.

ఈకొత్త సేనా నివహంతోపాటు ఇప్పటికి దక్షిణ వీట్నాంలో ఉన్న అమెరికన్ సైనిక బలం 60వేలు ఉంది. వీరిలో 20వేలమంది యుద్ధ దళాలవారు.

ఇప్పుడు అమెరికా జెట్ విమానాలు కాంబు ప్రయోగం కానిస్తున్న 648 చదరపుమైళ్ళ అరణ్య ప్రదేశంలో 8 వేలమంది గెరిల్లా సైనికులున్నట్లు భావించబడుతున్నది.

రష్యాలో మద్యం వాడకంపై నిషేధాలు

తొలిచర్యగా ఒక రిబ్లిక్‌లో అమలు

మాస్కో, జులై 7

యువకులలో మద్యపానం దురలవాటును మాన్పి, నేరాల సంఖ్యను తగ్గించడానికి రష్యా ఉద్యమించింది. నిన్నటినుండి అమలుపరచిన శాసనము ప్రకారం యువకులను మద్యం సేవించడానికి లేక మత్తుపదార్థాల వాడటానికి పురికొల్పే వారికి బదేండ్లకైతే లుకిడ విధించబడుతుంది. పదిహేనుసోవియట్ రిపబ్లిక్‌లలో పెద్దదగు రష్యన్ ఫెడరేషన్‌కు ఈశాసనం ప్రస్తుతానికి వర్తింపచేయబడింది. త్వరలో ఇతరరిపబ్లిక్‌లకు కూడా ఇది వర్తింపజేయబడుతుంది; లేక ఇట్టి శాసనాలే చేయబడుతవి

ఇకనుండి రష్యాలో జరిగే నేరాలకు పోర్టా ప్రోధానకారణం కాలేదు

నాగ అజ్ఞాత నాయకుల లేఖ

స్కాట్ తిరిగివచ్చే వరకు మరొక విదేశీ పర్యవేక్షకుని పిలిపించ దలచినట్లు వెల్లడి

పిల్లాంగ్ జులై 7

మైకేల్ స్కాట్ స్థానంలో మరొక విదేశీ పరిశీలకుని తెచ్చుకొన దలచినట్లు శాంతి సంప్రదింపులలో పాల్గొంటున్న అజ్ఞాతవాసంలో నున్న నాగాల ప్రతినిధివర్గం సూచించింది. శాంతి సంప్రదింపుల్లో పాల్గొంటున్న మైకేల్ స్కాట్ చికిత్సనిమిత్తం లండన్ పోదలచినట్లు నాగా ప్రతినిధి వర్గంవారు శాంతి సంఘానికి వ్రాసిన జాబులో పేర్కొన్నారు. మైకేల్ స్కాట్ చికిత్సానంతరం తిరిగి వచ్చినతర్వాత సంప్రదింపులలో పాల్గొన నిస్తామని భారత ప్రభుత్వం హామీనివ్వాలని కూడా ఈ లేఖలో విశదీకరించారు. మైకేల్ స్కాట్ సంప్రదింపులలో పాల్గొనటం తమ అగ్రాధ్యక్షుల గనుక స్కాట్ లండన్ బయలు దేరటానికి పూర్వమే ప్రభుత్వం అట్టి హామీ నివ్వాలని అట్టి హామీప్రకారాన్ని తమకు అందచేయాలని ఈ లేఖద్వారా నాగా అతినిధివర్గం కోరింది.

స్కాట్ ప్రస్తుతం ఇచ్చటవేల్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు అజ్ఞాత వాసంలోని నాగానాయకులు వ్రాసిన ఈ జాబు విషయమై శాంతి భారతప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాల జరుపుతున్నట్లు స్కాట్ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.



రాష్ట్రప్రాచీనవస్తు రక్షణశాఖ భవనాలకు రేవ తేదీన ప్రధాని శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యాలు.

బ్రిటిష్ లేబర్ ప్రభుత్వ ఓటమి

లండన్, జులై 7

అర్థికబిల్లుపై 14 ఓట్ల తేడాతో బ్రిటిష్ లేబర్ ప్రభుత్వము నేడు ఓడిపోయింది.

ఓటింగ్ ఫలితం తెలియగానే కన్సర్వేటివ్ ప్రతిపక్షసభ్యులు "గద్దెదిగండి గద్దెదిగండి" అని అరిచారు. ఈ బిల్లు యొక్క రెండవక్లాజుపై గూడా 18 ఓట్ల తేడాతో ప్రభుత్వం ఓడిపోయింది.

.... —

అమరనాథ్ యాత్ర

శ్రీనగర్, జులై 7

అమరలింగేశ్వర సందర్శనానికి పోయే యాత్రికులకు మార్గం ఆగస్టు 9న విడువబడుతుంది. పహల్గాం నుండి హిరత్‌కుగల 62మైళ్ల మార్గంద్వారా ఈయాత్ర సాగుతుంది. ఆగస్టు 12 న అమరనాథుని తుహినలింగ సందర్శనం ఉంటుంది. యాత్ర సందర్భంగా యాత్రికులకు వైద్య తదితర సదుపాయాలకై కాశ్మీర్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

మంత్రులపై ఆరోపణల విచారణకు వ్యవస్థ

న్యూఢిల్లీ, జులై 7

మంత్రులపై వచ్చే ఆరోపణలను విచారణచేసే వ్యవస్థ ఒకటి రూపొందించేందుకు ఉన్నతస్థాయి పాలసీ వ్యవహారాల సంప్రదింపులు కొనసాగుతున్నాయి.

ఆరోపణలను విచారణకు పంపడానికి అనువుగా దేశంలో హైకోర్టు జడ్జీలు, రిటైరైన జడ్జీల జాబితాలకటి ప్రస్తుతం ఆలోచింపబడుతున్నట్లు తెలుస్తున్నది. మంత్రులపై వచ్చిన ఆరోపణల్ని విచారణకు పంపవచ్చునా లేదా అని నిర్ణయించే హక్కు ప్రధాన మంత్రికి వదలబడుతున్నదట. కేవలం ఉబుసుపోని ఆరోపణలు, నిరాధారమైన ఘోర ఆరోపణలు కూడా విచారణకు పంపబడకుండా వడపోయడానికే ఈఅధికారం ప్రధానికి ఇస్తున్నారు.

ఒరిస్సా ముఖ్యమంత్రిపై ఆరోపణలను కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం విచారించగా జరిగిన రభస దృష్ట్యా హోంమంత్రి శ్రీ నందా సూచనపై ఒక వ్యవస్థను ఇందుకు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఆలోచనకు వచ్చినట్లు తెలుస్తున్నది

సంతానం కమిటీ సిఫార్సుల ప్రకారం ప్రధాని సలహాపై రాష్ట్రపతి గారాదాపు 25మంది నిజాయితీపరులైన ప్రముఖుల్ని ప్రకటించి వారిలో ముగ్గురేసి కమిటీకి ఆరోపణలను నివేదించవచ్చును ఈముగ్గురిలో ఒకరైనా న్యాయమూర్తిగా పనిచేసిన వారో లేదా చేస్తున్నవారో అయివుండాలి.

విశాఖ పట్నానికి వ్యతిరేకిని కాను

శ్రీ నిజలింగప్ప వివరణ

న్యూఢిల్లీ, జులై 7

విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారము ఏర్పాటుకు తాను వ్యతిరేకిని కానని అయితే హోస్పేటలో కూడా చిన్నతరహా ఉక్కు కర్మాగారము ఏర్పాటుచేయాల్సిందిగా తానుగట్టిగా కోరుతున్నానని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడన్నారు.

భారీ ఉక్కు కర్మాగారాలే పనికి వస్తాయి, చిన్న కర్మాగారాలు లాభకరములావు అనే అభిప్రాయాన్ని తొలగించి వేయాలని, శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఉక్కుశాఖ మంత్రిగా ఉన్నప్పుడు చిన్నతరహా ఉక్కు కర్మాగారాల ప్రతిపాదన తాను తేగా ఆయన ఆమోదించి ఉన్నారనీ శ్రీనిజలింగప్ప అన్నారు.

అసలు ప్రారంభించడము చిన్న ఉక్కు కర్మాగారాలతోనే ప్రారంభించడము మంచిదనీ గోవా, విశాఖ, హోస్పేట, సేలం - నాలుగు చోట్లనూ అసమిలియన్ టన్నుల ఉత్పత్తి శక్తిగల ఉక్కు కర్మాగారాలు ఏర్పరచడము సుకరమనీ శ్రీ నిజలింగప్ప అభిప్రాయము వెల్లడించారు.

బిదర్ జిల్లాలో ఒక సహకార చక్కెర ఫ్యాక్టరీ ఏర్పాటవుతుందని నిన్నటి చర్చలలో శ్రీ సుబ్రహ్మణ్యం తనతో అన్నారని మైసూరు ముఖ్యమంత్రి వెల్లడించారు. అసలు మూడు చక్కెర కర్మాగారాలు అవసరమని మైసూరు ప్రభుత్వము కోరిందట.

నిన్న ఆయన టి టి కె, ఎస్. కె. డేను కూడా కలిశారు.

సర్వధ్వంసంధికి సిద్ధమే

భావేతో శ్రీ శాస్త్రి ఏకాంత చర్చలు

ఢిల్లీప్రయాణం నేటికి వాయిదా; కచ్‌వివాదంలో శాంతియుత పరిష్కారం కోరడం

పొరబాటు కాదని వివరణ

నాగపూర్, జులై 7

పాకిస్తాన్ ఈనాటికైనా నిరుద్ధ సంధికి అంగీకరించేట్లయితే సంతోషమేనని శ్రీ శాస్త్రి నాగపూరు బహిరంగసభలో ప్రసంగిస్తూ ఈ రాత్రి ప్రకటించారు.

హైదరాబాదునుండి నేటి ఉదయం ఇక్కడికి వచ్చిన భారత ప్రధాని శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి మధ్యాహ్నము పవనార్ ఆశ్రమానికి వెళ్ళి సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబా భావేతో ఏకాంతముగా గంటా 40 నిమిషాలపాటు సమాలోచించారు.

చర్చల అనంతరము ప్రధాని శ్రీ శాస్త్రి మందస్మితముతో వినోబాజీ ఆశ్రమమునుండి వెలికి వచ్చారు. వినోబాతో చర్చలపట్ల చాలా సంతసిస్తున్నానని ఆయన విలేఖరులతో అన్నారు. ఆచార్య భావేతో సమాలోచనల అనంతరము శ్రీశాస్త్రి భార్యతోను, కేంద్ర ఆరోగ్య మంత్రిణి డా॥ సుశీలానయ్యర్‌తోను కలిసి సేవాగ్రామానికు వెళ్ళారు; అక్కడ గాంధీ కుటీరాన్ని సందర్శించారు.

ఈరాత్రికే ఢిల్లీకి వెళ్ళవలసి ఉన్న ప్రధాని శ్రీశాస్త్రి తన ప్రయాణాన్ని రేపు మధ్యాహ్నానికి వాయిదా వేసుకున్నారు.

పరిషత్తులు, సమితులకింది గ్రామాల ప్రగతి గమనించేందుకు రేపు ఉదయం ఆయన కొన్ని గ్రామాలకు వెళ్ళారు

ప్రధాని శ్రీశాస్త్రికి నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్ స్వాగత పత్రము సమర్పించింది. ఈ సందర్భముగా జరిగిన సమావేశములో ప్రసంగిస్తూ శ్రీశాస్త్రి కచ్ ఒప్పందమువల్ల భారత సార్వభౌమాధికారాన్నికి దెబ్బ తగులదని పునరుద్ఘాటించి ఒప్పందము తాత్కాలిక వ్యవహారము మాత్రమేననీ అసలు విషయము ట్రిబ్యునల్ పరిష్కరిస్తుందనీ అన్నారు. ఒప్పందం ప్రకారము భారత ప్రభుత్వము తన చౌకీలను ఏర్పాటు చేసుకొనే హక్కు పొందిందనీ పాకిస్తాన్ తాను ఏర్పరచుకొన్న చౌకీలన్నింటినీ ఖాళీచేసి వెళ్ళి కేవలము 6 మైళ్ళ ప్రదేశములో మాత్రము గస్తీ తిరుగవచ్చునని ప్రధాని వివరించారు ట్రిబ్యునల్ కొత్త విషయమేమీ కాదన్నారు.

యుద్ధ రంగములో దిగి నిశాయించుకోగలిగిన సత్తాగల అగ్ర రాజ్యాలే యుద్ధము అంచేదూరమవుతున్నాయి. జాతి ప్రగతి నిమిత్తము మనకు శాంతియే అవసరము. రష్యా ప్రభుత్వము శాంతినే కోరుతున్నది. కైరో లో కూడా ఇదే అభిలాష ఉంది. కాబట్టి శాంతియుతముగా కచ్ సమస్య పరిష్కరించుకోవాలనుకోడము పొరబాటేమీకాదు మన ప్రజాస్వామ్య నిర్వహణనుచూసి ఆసియా ఆఫ్రికాదేశాలు ప్రభావితమవుతున్నాయి అని శ్రీ శాస్త్రి వివరించారు.

బహిరంగ సభ

నాగపూర్‌లో ఈరాత్రి జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీశాస్త్రి స్వర్గీయ నెహ్రూ ఏనాడో ప్రతిపాదించినప్పటికీ ఈనాటికైనా పాకిస్తాన్ నిర్యుద్ధ సంధికి ఒడంబడితే సంతోషమేనని ప్రకటించారు పొరుగు రాజ్యాలు ఎల్లప్పుడూ సంఘర్షించుకుంటూ కూర్చోజాలవు కావునని నిర్యుద్ధ సంధి ఉభయపక్షాల ప్రయోజనకరమే నన్నారు. సంఘర్షణ చల్లారకుండా ఉండే వాతావరణాన్ని సృష్టించడం తన ఉద్దేశంలేదని ప్రధాని శ్రీ శాస్త్రి వెల్లడించారు. జనవరి 1 నాటి యథాతథ పరిస్థితి కల్పన షరతుకు పాకిస్తాన్ ఒప్పుకున్నప్పుడు కచ్ ఒప్పందం కుదుర్చుకోడం తప్పు కాజాలదన్నారు.

నాల్గో ప్రణాళికాకాలంలో కూడా వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వబడుతుందనీ ఇప్పటి ఉత్పత్తికన్న ప్రతి యేడూ 5 శాతం ఉత్పత్తిని రైతాంగము సాధిస్తే నాల్గో ప్రణాళికానంతరం ధాన్యం దిగుమతుల్ని నిలిపివేసే అంశం పరిశీలించవచ్చునని ప్రధాని అన్నారు. గోవాను పొరుగురాష్ట్రాలతో విలీనం చేసే సమస్యను ప్రస్తావించి శ్రీ శాస్త్రి తొలుత ఆయా రాష్ట్రాలవారు గోవా ప్రజలూ తమ అభిప్రాయాల సుస్పష్టం చేస్తే వాటిపై కేంద్రం పరిశీలించగలదన్నారు

మరో 15 దినాలలో తాను మహారాష్ట్ర-మైసూరు సరిహద్దువివాదాన్ని చేపట్టి పరిశీలిస్తాననికూడా ఆయన తెలిపారు. వాగ్దానం చేస్తే ఇక తిరుగు లేదనీ కాబట్టి వెల్గాం ప్రజలు నిరశన ప్రకాలకు ప్రదర్శనలకు పూనుకోక నాయకులలో నమ్మక ముంచవలసిందని ఆయన కోరారు.

పశు సంవర్ధన నిదర్శన!

హైదరాబాద్, జులై 7

అధిక వెలయిచ్చి మైసూరు నుండి కొన్నించిన మేలుజాతి ఆవులు 20లో ఇప్పటికి 18చని పోయాయనీ మిగతా రెండూ కూడా నేడోరేపోఅన్నట్లున్నాయనీ నేడు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ అద్దూరి బలరామిరెడ్డి పశు సంవర్ధన్ శాఖ అధికారుల సమావేశాన్ని ప్రారంభిస్తూ పశుసంవర్ధన ప్రగతిని సూచించారు.

నిరుద్యోగులుగా ఉన్న పశువైద్యశాస్త్రపు గ్రాడ్యుయేట్లు కోళ్ళ పెంపకం, పశు సంవర్ధనవంటి వృత్తులు చేపట్టేట్లయితే రాష్ట్ర ప్రభుత్వము ఋణాలు ఇస్తుందని కూడా మంత్రి చెప్పారు. పాలవిషయములో స్వయము సమృద్ధత చేకూరాలంటే కనీసము 80వేల లిటర్ల పాలు సేకరించుటో గలగాలంటూ ఆయన ఈ సంవత్సరాంతానికి సమగ్ర పాలసరఫరా పథకపు హైదరాబాద్ విభాగం పని ప్రారంభిస్తుందన్నారు

వర్తమాన విద్యాసంవత్సరంనుండి వ్యవసాయ విశ్వవిద్యాలయములో పశువైద్యశాస్త్ర విభాగములో సీట్లు 96కు పరిమితము చేయవలని దిగా ఆదేశాలివ్వబడ్డాయని శ్రీ బలరామిరెడ్డి వెల్లడించారు.

పశుసంవర్ధనశాఖ డైరెక్టరు శ్రీ పి. ప్రభాకరరావు స్వాగతోపన్యాసమిస్తూ రెండు సంవత్సరాల పాటు అమలు జరిగే రూ. 140 లక్షల కాస్ కార్యక్రమము కింద పశుసంవర్ధన, కోళ్ళ ఫారింగ్ అభివృద్ధి పరచబడుతాయన్నారు.

రేపూ ఎల్లుండికూడా కొనసాగే ఈ సమావేశానికి రాష్ట్రముమొత్తము నుండి పశువైద్యశాఖ పశుసంవర్ధన శాఖల అధికారులు 80 మంది హాజరవుతున్నారు.

.... —

గుడ్సుబండిని ట్రక్కు ఢీకొనగా ముగురి మృతి

పాట్నా, జులై 7

ఇక్కడికి 48 కి.మీ. దూరాన గల జెహనాబాద్ రోడ్డు అనుచోట ఒక ట్రక్కు వేగంగా వచ్చి మూసి ఉన్న రైలు గేటును కొట్టి విరుచుకొని పోయి నడుస్తున్న గుడ్సుబండిని ఢీకొన్న ప్రమాదంలో ఈఉదయం ముగ్గురు చనిపోయారు.

మరో ఇరువురు గాయపడ్డారు.

.... —

ప్రాంతీయ సేన కొత్త డైరెక్టర్

న్యూఢిల్లీ, జులై 7

ఇటీవలి దాకా ఒక బ్రిగేడుకు నాయకత్వం వహించిన బ్రిగేడియర్ కె ఎం ఎస్. బుటాలియా, ప్రాంతీయ సేన డైరెక్టర్‌గా పదవి స్వీకారం చేశారు. ఇంతవరకు ప్రాంతీయ సేనకు డైరెక్టరుగా వున్న బ్రిగేడియర్‌ను బ్రిగేడ్ కమాండర్‌గా నియమించారు.

సంస్కృతి, సంప్రదాయాల పట్ల నవతరం అజ్ఞతకు శ్రీ మున్షీ విచారం

కుటుంబ నియంత్రణ మంచిదేగాని తల్లులే సంతానాన్ని బలిగొననీయరాదని హెచ్చరిక

హైదరాబాదు, జులై 7

భారతదేశ చరిత్రలో ప్రధానమైనఘట్టం స్వర్గీయ సర్దార్ వల్లభాయి పటేల్ ఒక్కనెత్తురుచుక్కకూడా చిందించకుండా 600సంస్థానాల్ని కూడగట్టుకొనివచ్చి సమగ్రభారతాన్ని నిర్మించడమేనని డా॥ కె.ఎం. మున్షీ ఇక్కడ ఉద్ఘాటించారు. నిజంగా నవభారతానికి పటేల్ రూపకల్పన చేశారని శ్రీ మున్షీ ప్రస్తావించారు.

రేపు సాయంత్రము భారతీయ విద్యాభవన్ ఆంధ్రప్రదేశ్ కేంద్రము ప్రారంభోత్సవం సందర్భముగా నేడు నగరానికి వచ్చిన హైదరాబాదులోని మాజీ భారత పబ్లిక్ సర్వీస్ శ్రీ మున్షీకి పంటనగరాల్లోని అనేకసంస్థలు కలిసి స్వాగత పత్రం సమర్పించాయి. శ్రీమతి శీలావతిమున్షీ కూడా వచ్చారు. ఈ స్వాగత పత్రానికి జవాబిస్తూ శ్రీ మున్షీ స్వర్గీయపటేల్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. హైదరాబాద్ సంస్థానమే భారతదేశములో విలీనం కాకుండా స్వతంత్ర సంస్థానముగా ఉండి ఉంటే ఏమయ్యేదో ఆలోచించుకోవలసిందని ఆయన అన్నారు.

దేశములో నవతరంవారికి మన సంస్కృతి సంప్రదాయాలపట్ల ప్రబలుతున్న అజ్ఞానానికి శ్రీ మున్షీ విచారం వ్యక్తంచేశారు. దేశ జలమధ్య సంఘటనశక్తిగా ఉన్న సంస్కృతి బంధం విడిపోతున్నదనీ జాతి జీవితానికి వెన్నెముకఅయిన సంప్రదాయం బలహీనపడుతున్నదనీ ఆయన అన్నారు.

భారతీయ భాషలన్నింటికీ మాతృభాషఅయిన సంస్కృతాన్ని నిర్లక్ష్యం చేస్తున్నందుకు విచారం వ్యక్తపరుస్తూ శ్రీ మున్షీ విద్యారంగంనుండి సంస్కృతాన్ని, మతాన్నితుడిచిపెట్టివేయాలని కంకణం కట్టుకున్నట్లు కనిపిస్తున్నదన్నారు.

కుటుంబ నియంత్రణం చాలా అవసరమేగాని బలవంతపు గర్భస్రావాల్ని అనుమతించరాదనీ తల్లులే తమ సంతానాన్ని బలిగొనే సమాజాన్ని సృష్టించనీయరాదనీ శ్రీ మున్షీ హెచ్చరించారు.

సమావేశానికి శాసన సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. మున్షీ దంపతులు నిజాయితీ పూర్వకమైన నైతికసమాజ నిర్మాణానికి కావిస్తున్న కృషికాయన ప్రశంసించారు.

రాష్ట్ర న్యాయశాఖా మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు వ్రసంగిస్తూ భారతప్రజాంటు జనరల్‌గా శ్రీ మున్షీ హైదరాబాదులో ఉన్నప్పుడు ఎంతో క్లిష్టదశలను ఎంత చాకచక్యంతో ఎదుర్కొన్నారో వివరించారు. నేటి హైదరాబాదు ప్రజాజీవనం ఈ విధంగా ఉన్నదంటే మున్షీ కృషియే పునాది అన్నారు.

—....

కచ్ ఒప్పందంపై కమ్యూనిస్టు కేంద్ర కార్యవర్గంలో చీలిక

పాకిస్తాన్‌ను సమర్థించడమే చైనా తప్పు అన్ శ్రీ చండ రాజేశ్వరరావు

న్యూఢిల్లీ, జులై 7

కచ్ ఒప్పందంపై భారత మితవాద కమ్యూనిస్టు పార్టీ ఖండనాత్మకమైన అభిప్రాయం తోలేదనీ విమర్శనాత్మకమైన అభిప్రాయంతో కాకపోతే విమర్శనాత్మకమైన సుముఖతను వెల్లడించవచ్చునని తెలుస్తున్నది. ఈవైఖరి ఏదో రేపు వెల్లడి అవుతుందట.

మితవాద కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం రెండు దినాలుగా కచ్ ఒప్పందంపై చర్చలు జరుపుతున్నది. సభ్యుల్లో ఏకాభిప్రాయం లేనందున నేడు పార్టీ వైఖరి ప్రకటన వెల్వడలేదని ప్రధాన కార్యదర్శి శ్రీ చండ రాజేశ్వరరావు అన్నారు. నేడు నాల్గుగంటలు చర్చలు జరిగి తీర్మానామోదం రేపటికి వాయిదా వేయబడింది.

పార్టీపత్రిక "న్యూయేజ్" ఒప్పందాన్ని పూర్తిగా సమర్థిస్తూ వ్రాసిందని పార్టీ కార్యవర్గం ఇదుకు మాత్రం వ్యతిరేకంగా ఉన్నట్లు శ్రీ రాజేశ్వరరావు చెప్పారు. పార్టీ నిర్ణయం కచ్‌లో వర్యటించి వచ్చిన అధ్యక్షుడు శ్రీ డాంగే నివేదిక ఆధారంగా నిర్ధారిత మౌతుందట. పాకిస్తాన్‌తో పూర్తిగా యుద్ధానికి దిగాలని పార్టీ కోరడంలేదుగాని కాశ్మీరిక వివాదాలలో తగు జవాబివ్వాలన్న అభిప్రాయంతో ఉన్నట్లు శ్రీ రాజేశ్వరరావు సూచించారు. పాకిస్తాన్ భారత దేశానికి ప్రథమ విరోధి అనే ధోరణి పార్టీకి లేదన్నారు

చైనా ప్రస్తావన రాగా అమెరికా, బ్రిటన్లవలె చైనా దేశం సామ్రాజ్యవాద దేశం కాదనీ అమెరికా బ్రిటన్లవలె చైనా భారత దేశాన్ని వాడుకోడంలేదనీ, పాకిస్తాన్‌ను బలపరచడమే దాని తప్పుఅనీ శ్రీ చండ రాజేశ్వరరావు అన్నారు

భారతీయ మితవాద కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గము యిక్కడ 5 రోజుల పాటు జరిపే సమావేశంలో మనదేశముపై పాకిస్తాన్ జరుపుతున్న దురాక్రమణ కచ్ తగాదాపై చేసుకున్న ఒప్పందాన్ని చర్చించినది.

ఖమ్మంలో శ్రీ రామాలయ సముద్ధరణ

ఖమ్మం, జులై 7

ఖమ్మం లెస్లీజారులోని శ్రీ రామాలయం పునరుద్ధరించబడి శ్రీసీతారామలక్ష్మణహనుమంత వేణుగోపాల విగ్రహాలు నూతనముగా ప్రతిష్ఠించబడ్డాయి. ధ్వజస్తంభం కూడా నూతనముగా ఏర్పాటైంది. వేదోక్తంగా ఈ నూతన విగ్రహ ప్రతిష్ఠాపనాదికాలు, పూజలు హోమాలతోపాటు ఐదురోజులు జరిగాయి. ఐదోరోజున పూర్ణాహుతి, అన్నదానం జరిగింది.

శ్రీ రామాలయ పునరుద్ధరణకయి స్థానిక ప్రముఖులు శ్రీ యుతులు కంకిపాటిసత్యనారాయణ, అరవపల్లి దుర్గయ్య, వడ్డెలోయిన రామస్వామి, బత్తరాజుగోపాలకృష్ణయ్య విరాళాలు ఇచ్చారు.

మహిళా కళాశాల ప్రారంభం

ఖమ్మంలోని ఆంధ్రకాలికోన్నత పాఠశాలలోనే జులై 1నుండి మహిళా కళాశాల కూడా ప్రారంభించబడింది. శ్రీమతి బి. వంకటం ప్రిన్సిపాల్‌గా నియమించబడనున్నట్లు అనుకుంటున్నారు. లెక్చరర్ల ఎన్నిక 15వ తేదీన జరుగుతుంది. పియుసికి అభ్యర్థినుల్ని చేర్చుకోడం 15 వరకూ సాగుతుంది.

భూమి తనఖా బ్యాంకు స్కీము సూపర్వైజర్ల కనీస కోర్కెలు

సత్తెనపల్లి మహాసభలో పలువురి ప్రసంగాలు

సత్తెనపల్లి, జూలై 7

నాగార్జున సాగర్ ఆయకట్టు అభివృద్ధి పథకం క్రింద పనిచేసే భూమి తనఖా బ్యాంకు స్కీము సూపర్వైజర్ల కనీసకోర్కెలు మన్నించాలి. వారి సర్వీసులు క్రమపరచాలి. అనే అంశాలపై ఆయా స్కీము సూపర్వయిజర్లు మాటయాథయి మంది సమావేశమై తీర్మానించారు.

కనీస కోర్కెలను సాధించే నిమిత్తం సూపర్వయిజరులు ఒక యూనియన్ గా చేరారు. యూనియన్ ప్రథమ సమావేశానికి శ్రీ యమ్. రామిరెడ్డి (సత్తెనపల్లి) అధ్యక్షత వహించగా భూమి తనఖా బ్యాంకులలో స్కీము క్రింద పనిచేసే ఉద్యోగులను క్రమపరచాలని, ప్రభుత్వోద్యోగులకు కలుగజేసే సౌకర్యాలను వారికి సత్వరమే వర్తింప జేయాలని, వారికి నిబంధించిన టార్గెట్టులు తగ్గించాలని కోరారు.

శ్రీ కె. సూర్యయ్య పార్థసారథి పథస్థానిక లక్ష్మీటాకీసులో ప్రారంభమైంది. ఈమధ్య ఆకస్మిక మరణానికి గురిఅయిన శ్రీ ఆర్. సత్యనారాయణశాస్త్రి (సత్తెనపల్లి) శ్రీ కె. సుబ్బారావు (నరసరావుపేట) గార్ల ఆత్మశాంతికయి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

స్టేటు యూనియన్ రిజిష్టరు చేయుటకయి పదకొండుమంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటయింది. శ్రీ జి. వేణుగోపాల్ రావు (మిర్యాలగూడ) ప్రెసిడెంటు, శ్రీ వి. కొండలరావు (సత్తెనపల్లి) వైస్ ప్రెసిడెంటు, శ్రీ ఆర్. రామచంద్రమూర్తి (గురజాల) జనరల్ సెక్రెటరీ; శ్రీ పి. రాధాకృష్ణమూర్తి (గుంటూరు) కార్యదర్శి; శ్రీ పి వి. రమణారెడ్డి (నర్సరావుపేట) కోశాధికారిగాను, మరో ఆరుగురు సభ్యులుగాను ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డారు.

సూపర్వయిజర్ల కనీస కోర్కెలను సాధించేందుకయి కమిటీవారు త్వరలో ప్రభుత్వానికి, కేంద్ర భూమి తనఖా బ్యాంకునకు సహకార సంఘము రిజిస్ట్రారుకిని మెమొరాండములు పంపడానికి, నిశ్చయించారు.

తమ ఉద్యోగ నిర్వహణలో తమకు కలుగుతున్న ఇబ్బందులను, పై అధికారుల ఒత్తిడులను, పైఅధికారుల ఒత్తిడులను. ప్రతినెలా ప్రయాణపు బత్తెముల నిలుపుదలను, తమ శాఖలివిభాగాలకు కావలసిన సౌకర్యాలను గూర్చి శ్రీ కె. రామకృష్ణరాజు (మిర్యాలగూడా) శ్రీ వైదనసింహారావు; శ్రీ కె. వెంకటపతి (గురజాల) శ్రీ ఎ. వీరభద్రుడు; (నరసరావుపేట), శ్రీ వి. వి. హెచ్. వి. సత్యనారాయణరాజు (గుంటూరు) శ్రీ వి. కొండలరావు, శ్రీ జి. సుబ్రహ్మణ్యం (సత్తెనపల్లి) గారలు ఉపన్యాసాలు చేశారు.

.....

అల్జీరియాతో సంబంధాల్లో మార్పేమీ లేదు

కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, జూలై 7

అల్జీరియాలో జరిగిన ప్రభుత్వపు మార్పు కేవలం అల్జీరియా అంతరంగిక వ్యవహారమేననీ కాగా నూతన ప్రభుత్వాన్ని తిరిగి గుర్తించడమనే మాటేదాదీ భారత ప్రభుత్వం కాని స్తున్నదని ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు.

అల్జీరియాలో అధ్యక్షుడు బోరదం తప్ప ఆ ప్రభుత్వంతో మన దౌత్య కార్యాలయం సంబంధాలలో గాని ఢిల్లీలోని అల్జీరియా దౌత్య కార్యాలయాల సంబంధాలలోగాని మార్పేమీ లేనేలేదని ఆయనతెలిపారు. బెన్ బెల్లా పతనం అనంతరం జూన్ 20వ భారత ప్రభుత్వం గయికొన్న విధానంలో కూడా మార్పేమీలేదన్నారు.

అల్జీరియా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిన్న రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ విప్లవమండలి అధ్యక్షునికి తమ శుభాకాంక్షా సందేశాన్ని అందజేశారని కూడా తెలుప బడింది.

.....

ఆసియా అభివృద్ధి బ్యాంకు ఏర్పాటు

కలకత్తా, జూలై 7

ఆసియా దూరప్రాచ్య ఆర్థిక కమిషన్ త్వరలో ఆసియా అభివృద్ధి బ్యాంకు ఏర్పరచబడుతుంది.

ఒక మిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పరచబడే ఈ బ్యాంకుకు అరువందల మిలియన్ డాలర్లను ఆసియా దేశాలే ఇస్తాయి, మిగతా నాలుగు వందమిలియన్ డాలర్ల ఇతర దేశాలు సమకూరుస్తాయి.

చాంద్ర విశ్వావసు సం॥
ఆషాఢ శుద్ధ దశమి ప 1-10
స్వాతి ఉ- 8-17 ప. వ.2-17
మొ. 4-0 వరకు
[శాలివాహనశకము: 17-4-1887]
8-7-1965 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

8 జూలై 1965 గురువారం

అటవీ సంపద

—o—

భారతదేశంలోని అన్ని ప్రాంతాలలోను పదహారవ వనమహోత్సవ కార్యక్రమాలు అతి సంరంభంతో ప్రారంభమైనవి; అన్ని రాష్ట్రాల రాజధానులలోను, జిల్లా, తాలూకా కేంద్రాలలోను నాయకులు, అధికారులు, అనధికార ప్రముఖులు వనమహోత్సవ కోలాహలానికి ప్రారంభోత్సవము జరిపినారు. నిజానికి వనమహోత్సవము కోలాహలముతో నిండిన ప్రయోజనకరమైన కార్యక్రమము; నీడ్పులు, వానజల్లులు, మొక్కలను నాటడము, పాఠశాలల విద్యార్థులు ఉత్సాహముతో వనమహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనడము, అటవీ సంపద ఆవశ్యకతను గూర్చిన ఉపన్యాసాలు, ప్రచార కార్యక్రమాలు వనమహోత్సవ ప్రత్యేకతలు. ప్రతి సంవత్సరము వలెనే, గడచిన పదిహేను సంవత్సరాలనుండి జరుగుచున్నట్లు యీ సంవత్సరము గూడ, యితర క్లిష్ట సమస్యలు యెన్ని ఉన్నప్పటికిని, వనమహోత్సవ కార్యక్రమము యథాతథముగా అన్ని లాంఛనాలతోను నిర్వహించబడినది. హైదరాబాదు నగరంలోని నెహ్రూ స్మారక జంతు ప్రదర్శనశాల ఆవరణలోను, రాష్ట్రంలోని యితర ప్రాంతాలలోను పదహారవ వనమహోత్సవ కార్యక్రమ ప్రారంభానికి సూచకముగా మొక్కలు నాటబడినవి.

పదిహేను సంవత్సరాలనుండి నిరంతరముగా అటవీ సంపద ఆవశ్యకతను గూర్చి మన ప్రభుత్వము ప్రచారము జరుపుచున్నది; ప్రతి సంవత్సరము వనమహోత్సవాలు జరిపి అడవుల, వనసీమల ఆవశ్యకతను గూర్చి ప్రభుత్వము ప్రజలకు ప్రబోధము జరుపుచున్నది. అయితే యిది వరకున్న అడవులు, వనసీమల సంరక్షణార్థము ప్రభుత్వము తీసుకున్న చర్యలు యేమిటి అన్నది వేరు విషయము. ఇదివరకున్న పెద్ద పెద్ద అడవులు, వన్యమృగ స్థావరాలు యిప్పుడు యథాతథముగా కనుపించడము లేదను సంగతి అందరికిని తెలిసినదే. క్రమక్రమంగా మన అటవీ సంపద మాయమయిపోవుచున్నది; మన వన్యమృగాలు ప్రదర్శనశాలలో మాత్రమే కనుపించుచున్నవి; అయితే దేశంలో కొత్త మృగాలు, అడవి జంతువులు పెంచబడుచున్నవను సత్యమును కాదనలేము తప్పనిసరిగా వ్యవసాయపుసాగుబాటుకొరకో లేక పారిశ్రామిక కేంద్రాల కొరకో అడవులను నిర్మూలించవలసి వచ్చినచో యెవరికిని అభ్యంతరము ఉండజాలదు. కాని కొన్ని సందర్భాలలో అనవసరముగా వనసీమలను పెరికివేయడము జరుగుచున్నది; హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాల మధ్యనున్న హుసేన్‌సాగర్ కట్టవెనుక, మూడు నాలుగు సంవత్సరాల క్రిందటివరకు ఉన్న పెద్దవనాన్ని చక్కని వనసీమగా, జంతు ప్రదర్శనశాల కేంద్రముగా రూపొందించవలెనని పోలీసు చర్యకంటె ముందున్న హైదరాబాదు ప్రభుత్వం ఉద్దేశించినదట; యిది చక్కని ఆలోచనే; కాని యిప్పుడక్కడ మచ్చుకు గూడ వనసీమలేదు.

ఇండ్ల స్థలాలకొరకు ఉన్న కొద్ది చెట్లుగూడ కొట్టివేయబడుచున్నవి! వ్యాపార దృష్టి అధికమగుచున్న కారణాన యెక్కడికక్కడ, జంటనగరాలలో చెట్లు నరికివేయబడుచున్నవి; యీ ధోరణిని అరికట్టవలసిన అవసరమున్నది. లేకపోయినచో వనమహోత్సవ కార్యక్రమాల ఆశయము నిరర్థకము కాగలదు. ఈ పదహారవ వనమహోత్సవ సమయాన మరొక అంశాన్ని గూడ గమనించకతప్పదు; గడచిన పదిహేను వనమహోత్సవాల కాలంలో యెన్ని మొక్కలు నాటబడినవి; నాటబడిన మొక్కలలో యెన్ని పెంచి పోషింపబడి సంరక్షింపబడినవి? యిది చాల ముఖ్యమైన పరిశీలన లేకపోయినచో వనమహోత్సవము కేవలము లాంఛనముగా మిగిలిపోగలదు. మన కలప, కట్టె అవసరాలు రోజు రోజుకు పెరిగిపోవుచున్నవి; అవసరాలకు తగినంత కట్టె ఉత్పత్తి కావడములేదు; యీ విషయములో గూడ విదేశాలకు వెళ్ళడము ఉచితము కాదు. అందువలన కేవలము ఉత్సవమువలెకాక నిర్మాణాత్మకమైన కార్యక్రమముగా అటవీ సంపదను అభివృద్ధి చేయవలసి యుండును.

.....—

నాల్గు ఆకాశవాణి కేంద్రాల నుండి నిరంతర కార్యక్రమాలు

కార్యక్రమ కేంద్ర సలహా సంఘ సమావేశంలో పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 7

ఆకాశవాణి ద్వారా కొత్త కార్యక్రమాల ఏర్పాటుతో పాటు కనీసం ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, మద్రాసు కేంద్రాల నుండైనా ఉదయం నుండి అర్ధరాత్రి వరకూ నిరంతర కార్యక్రమ నిర్వహణ ఉండేట్లు ఆలోచన కూడా జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

ఈ నెల 16, 17వ తేదీలలో న్యూఢిల్లీలో ఆకాశవాణి ప్రసార కేంద్రంలో ఆకాశవాణి కార్యక్రమ కేంద్ర సలహా సంఘ సమావేశం జరుగుతుంది. 28 మంది సభ్యులతో కూడిన ఈ సంఘం నేటి వరకు ప్రసారమైన ప్రధాన కార్యక్రమాలను గురించి సమీక్షించి, కొన్ని కొత్త ఆకాశవాణి కార్యక్రమాలూ, టెలివిషన్ కార్యక్రమాలూ ప్రారంభించే విషయమై కూడా పరిశీలన జరుపుతుంది. ఇంతేకాక పాఠశాలా విద్యార్థులనూ, విశ్వవిద్యాలయ విద్యార్థులనూ ఉద్దేశించి ప్రసారం చేసే కార్యక్రమాల విషయమై ఈ సంఘం సలహాలు ఇస్తుంది. ఈ సంఘం గత సమావేశం గత అక్టోబరు 8వ తేదీన జరిగింది.

ఈ సంఘంలో ఈ క్రింది వారు సభ్యులు.

శ్రీ ఎస్. సి. ఇస్రానీ, డా॥ ఎమ్ ఎస్. మెహతా (రాజస్థాన్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు) గ్వాలియర్‌కు చెందిన రాజమాత మహారాణి విజయరాజేసింధియా, శ్రీ అచంట జానకిరామ్, శ్రీమతి పుష్పలతాదాసీ (మాజీ పార్లమెంటు సభ్యురాలు) శ్రీ డి. ఎస్. చౌదరీ, శ్రీ ఆర్. కె. నారాయణ్, డా॥ నీహార్ రంజన్‌రాయ్, డా॥ ఎస్. బాలసుందరమ్, శ్రీమతి లీనా మజుందార్, డా॥ ఇ ఎలెక్జీ. డా॥ కె. ఎస్. ఖోస్లా, శ్రీ భగవత్ దయాళ్ శ్రీమతి ఆర్. థాపర్, శ్రీ ఎమ్. శేషాచలపతి (ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు రిటైర్డు జడ్జి) శ్రీమతి రుక్మిణి అరుండేల్, శ్రీ టి. వి. విశ్వనాథ అయ్యర్, శ్రీ కె. టి. షాంది. శ్రీ శంకర్ సర్కార్ (ఇండియా ప్రతిభా వ్యవహారాల సంస్థ డైరెక్టరు) శ్రీ కైలాస్‌చంద్ర దేవ బృహస్పతి శ్రీ సత్యేంద్ర వామనరావ్ త్రిపాఠీ, డా॥ వి. ఎస్. పలిల్కార్, శ్రీమతి కోదూ లీలావతి, శ్రీ జగ్దీశ్ సుందర్ శర్మ (రాజస్థాన్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు.)

అభివృద్ధిచెందుతున్న దేశాలకు సాంకేతిక సాయం

ఆహారోత్పత్తుల అభివృద్ధికి అవసరమని సర్ ఆర్థర్ బాటమ్లీ

లండన్, జూలై 7

"వాడకంలోనికి రాని వనరులు అపారంగా వున్నాయి. శాస్త్రవిజ్ఞానం ఉంది. తన శక్తి సామర్థ్యాలను ఉపయోగించి మానవుడు వాటిని ప్రపంచ ఆహారోత్పత్తి అభివృద్ధి చేయటానికి వినియోగించాలి" అని బ్రిటిష్ శాస్త్ర విజ్ఞాన సంస్థ కార్యదర్శి సర్ ఆర్థర్ బాటమ్లీ ఉద్బోధించారు.

వీరు శామన్వెల్తు వ్యవసాయ పదస్సులో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని చెప్పారు.

పెరుగుదల అనేది జనాభా, ఆహారోత్పత్తుల మధ్య పోటీగా తయారైనదనీ, 20వ శతాబ్దపు ద్వితీయార్థ భాగంలో ఇదొక పెద్ద సమస్యగా తయారౌతుందనీ సర్ ఆర్థర్ అన్నారు. ఈ సమస్య ముందు, రాజకీయ వరోధయుద్ధం అల్ప సమస్య అవుతుందని కూడా వీరు పేర్కొన్నారు.

ప్రపంచ జనాభాలో దాదాపు సగం, ఆహార లోపం, పోషకాహార లోపాలవల్ల బాధ పడుతున్నట్లు యీ మధ్య జరిగిన పరిశోధనవల్ల తేలిందని అన్నారు.

1975వ సంవత్సరంనాటికి ప్రపంచ జనాభా సుమారు నాల్గువందలకోట్లకు పెరుగుతుందని, ఈ శతాబ్దాంతానికిది ఆరు వందల కోట్లవుతుందని సర్ ఆర్థర్ తెలియజేశారు.

"ప్రపంచ తృణ ధాన్యాల ఉత్పత్తిని కనీసం మూడవవంతు మేరకైనా పెంచాలి. రెండు వేల సంవత్సరం నాటికి మనం తృణ ధాన్యాలఉత్పత్తిని రెట్టింపునకు, జంతు సంబంధమైన ఆహారోత్పత్తులను మూడురెట్లు పెంచాలి. వెనుకబడిన దేశాలలో జంతు సంబంధమైన ఆహారోత్పత్తుల్ని కనీసం ఇప్పటి ఉత్పత్తికి నాలుగు నుండి ఆరు రెట్ల మేరకైనా పెంచాలి" అని అన్నారు.

వెనుకబడిన దేశాలు అధునాతన ఉత్పత్తి విధానాలను అనుసరించ గలిగితే, అనుసరించితే, అధికోత్పత్తిని ఈ మేరకు సాధించటం సాధ్యమే. కాని, జనాభా పెరుగుదల రేటును తగ్గించటానికి మార్గాలను అన్వేషించటము మాత్రం అవసరమని చెప్పారు సర్ ఆర్థర్.

ఈసమావేశాన్ని రాయల్ కామన్ వెల్తు సొసైటీవారు ఏర్పాటు చేశారు; భారత దేశం, సిలోన్, పాకిస్తాన్, గాంబియా, ఘనా, జమైకా, కీన్యా, మలేషియా, మాలావీ, మాల్టా, నైజీరియా, సియెర్రాలియోని, టాంజానియా, ట్రినిడాడ్, యుగాండా, జాంబియా, సైప్రస్, రొడీషియా దేశాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పెరుగుతున్న జనాభాకు తగినట్లు ఆహారోత్పత్తుల్ని పెంచాలంటేఎక్కువ యంత్రాలు, అధునాతన ఉత్పత్తి విధానాలు అవలంబించవలసిన అవసరతను వివరిస్తూ ఈదేశాల వ్యవసాయ నిపుణులు ప్రసంగించారు.

ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రజలలో నూటికి 80 మంది వ్యవసాయం మీద ఆధార పడి జీవిస్తున్నారు. అందుచేత ఈ దేశాలకు సత్వరం వ్యవసాయానికి కావలసిన సాంకేతిక సహాయాన్ని అందచేయాలని అన్నారు; సమావేశాన్ని ప్రారంభించిన కామన్‌వెల్తు కార్యదర్శి ఆర్థర్ బాటమ్లీ.

ఈ సమావేశం ఒక్కరోజు జరిగింది. తర్వాత ప్రతినిధులు రాయల్ వ్యవసాయ ప్రదర్శనాన్ని, వ్యవసాయ పరిశోధన శిక్షణాలను తర్కీదు కేంద్రాలనూ, సస్య సంరక్షణ, చీడల నివారణ దళాలనూ, వ్యవసాయ యంత్రాలను ఉత్పత్తిచేసే యంత్రాగారాలను సందర్శిస్తారు.

—

లోహ పరిశోధనలకు బొకారో బొగ్గు

న్యూఢిల్లీ, జూలై 7

ఝరియా బొగ్గుగనులలో బొగ్గు నిల్వలు బాగా తగ్గిపోయే పక్షములో, లోహ పరిశోధనలకు ఉపయోగపడే బొగ్గుకోసం ఈ దేశం బొకారో బొగ్గుగనుల మీదనే ఎక్కువగా ఆధారపడవలసి వుంటుంది" అని భారత ప్రభుత్వ పరిశోధనల శాఖ నిర్వహించిన పరిశీలనలనుబట్టి తెలిసింది.

భారత భూతత్వ పరిశోధనల శాఖలో ఇప్పటివరకు పనిచేసిన శ్రీ ఎ.బి.దత్ ఈ పరిశీలనలు నిర్వహించారు వాటి ఫలితాలను "భూతత్వ శాస్త్రము, బొకారో బొగ్గుగనులలో బొగ్గు నిల్వలు" అనే పేరుతో భూతత్వ పరిశోధనశాఖవారు ఒక పుస్తకంగా ప్రచురించారు.

బొకారో తూర్పు ప్రాంతములో అనేక చోట్ల రకరకాలైన బొగ్గుపొరలను గురించి దీనిలో వివరముగా పేర్కొన్నారు.

దేశీయ జల మార్గాల రవాణా వ్యవహారాలు

కేంద్ర సంస్థ ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 7

దేశీయ జలమార్గాల రవాణా వ్యవహారాలను సమన్వయ పరిచి, వాటికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి సలహాయిచ్చేందుకు దేశీయ జలమార్గాల కేంద్ర రవాణా వ్యవహారాల బోర్డును నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

న్యూఢిల్లీలో 1965 జూలై 8, 9 తారీఖులలో జరుగనున్న రోడ్డు, దేశీయ జలమార్గాల రవాణా వ్యవహారాల సలహాసంఘం సమావేశములో ఈ బోర్డు విధి కార్యక్రమాల వివరాలను చర్చిస్తారు. నాల్గవ పంచవర్ష ప్రణాళికలో దేశీయ రోడ్డు, దేశీయ జలమార్గాల రవాణా కార్యక్రమాలను కూడ పరిశీలిస్తారు. దేశంలోని కొన్ని జల మార్గాలను జాతీయ జల మార్గాలుగా ప్రకటించే విషయం, కొన్ని రోడ్డు మార్గాలకు సంబంధించి వేయడాన్ని గురించీ కూడ చర్చిస్తారు.

ఒక రాష్ట్రంనుంచి మరొక రాష్ట్రానికి గల దూరపు మార్గాల్లో అవసరమైన సరుకుల రవాణా సర్వేసులను సమర్థవంతంగా నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యలను గురించీ, రోడ్డు రవాణా విషయంలో సహకార రంగం పాత్ర, కేంద్ర రోడ్డు నిధి పద్ధతిలో రాకపోకల నిధి ఏర్పాటు, ప్రయాణీకులకు మార్గ మధ్యంలో కల్పించవలసిన సౌకర్యాలూ, ప్రయాణీకుల, సరుకులపై విధించే పన్నులూ. డ్రైవర్లకు శిక్షణ మొదలయిన అంశాలు కూడ చర్చకు రాగలవు.

.....—

మంత్రివర్గానికి, పార్టీకి పరస్పర అవగాహన వుండాలి

శ్రీ నందా అభ్యర్థన

ఛండీగఢ్, జూలై 7

మంత్రివర్గానికి, కాంగ్రెస్ పార్టీసంస్థకి మధ్య తలఎత్తుతున్న విభేదాలవల్ల ఏర్పడుతున్న పరిస్థితిని తాను జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటున్నానని కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా చెప్పారు. నిన్న జరిగిన పంజాబ్ కాంగ్రెస్ పాలన సభ పార్టీ రహస్య సమావేశములో శ్రీ నందా ప్రసంగించారు.

నాయకత్వంలో విశ్వాసము లేకనే ప్రసక్తి వుండరాదని, మంత్రివర్గములోనివారు, ప్రదేశ్ కాంగ్రెసువారు పరస్పరం విమర్శించుకొంటూ పత్రికలలో ప్రకటనలు చేయడం జరిగిపోవాలని ఆయన కోరారు పత్రికల్లో అనవసర వివాదాన్ని లేవనెత్తుతూ ఇకముందు ప్రకటనలుచేసే కాంగ్రెస్ వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొంటామని, సంస్థ - మంత్రివర్గముమధ్య సన్నిహిత సంబంధాలు వుండాలని శ్రీ నందా చెప్పారు.

సంస్థలోజరిగే ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలని, ఈ ఎన్నికల తర్వాతనే వచ్చే సాధారణ ఎన్నికలోనం అభ్యర్థులను ఎన్నిక చేస్తామని, ఆ తరువాత కొత్తపార్టీ నాయకుడుగా ఎన్నికైనవారికై ఆరు ఏళ్ళల్లో అనవసరంగా వివాదాలు లేవనెత్తి నాయకత్వంలో మార్పుకావాలనడం అనుచితమని శ్రీ నందా విమర్శించారు.

.....—

పూరి ఎక్స్‌ప్రెస్ ఇంజన్ పట్టాలు తప్పిన ప్రమాదం

ఎవరికీ ఎట్టి అపాయము కలుగని స్థితి

హైదరాబాదు, జూలై 7

నిన్న హైదరాబాదునుండి పూరి ఎక్స్‌ప్రెస్ ఇంజన్ సెంట్రల్ రైల్వే భాజీపేట-నికి దాదాపు ప్రాంగేట్ సెక్షన్‌లోఉన్న పెంట్రి-అలేరు స్టేషనులమధ్య రైలుపట్టాలుతప్పిపోయిందిన రైల్వే డివిజనల్ కార్యాలయంవారు పంపిన ఒక పత్రికా ప్రకటనవలన తెలుస్తున్నది.

దీనివలన ప్రయాణీకులకు ఎవ్వరికీ ఎలాటి అపాయము కలుగలేదు. బడిని జన్‌గామ్ స్టేషనుకు వెనుకకు తోసుకొనిపోయి అక్కడ ప్రయాణీకులకు రైల్వే అధికారులు ఆహార సదుపాయములు ఏర్పాటు చేశారు రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు, ఇతర రైల్వే ఉన్నతాధికారులు అపాయం జరిగిన స్థలమునకువెళ్ళి ఇంజనును మరల పట్టాలమీదికెక్కించిన తర్వాత ఈక్స్‌ప్రెస్‌బండి నిర్ణీత కాలమునకంటే ఆరుగంటల పదిహేడు నిమిషాలు ఆలస్యముగా సికింద్రాబాద్ స్టేషన్ చేరుకొనింది.

దేశంలో గృహ నిర్మాణ సామగ్రి కొరత

ప్లానింగ్ కమిషన్ పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 7

మనదేశములో గృహ నిర్మాణ కార్యక్రమము కట్టడములకు అవసరమగు వస్తువులు ముఖ్యంగా సిమెంటు పప్పయి కొరతపడినందున చాలదెబ్బతినినదని, ఈసమస్య విషయమై కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వశాఖవారు ప్రణాళికా సంఘము వారితో సంప్రదింపులు జరుపుతున్నారని విశ్వసనీయముగా తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వములకు కావలసిన సిమెంటు పప్పయి చేసినకాని రాబోవు ప్రణాళికా కాలములో చేయదలచుకున్న గృహ నిర్మాణ కార్యక్రమము జయప్రదముగా నెరవేరజాలదని గృహ నిర్మాణ మంత్రిత్వశాఖవారు అభిప్రాయపడుతున్నారు. మూడవ ప్రణాళికా కాలములో 180 కోట్ల రూపాయలు మాత్రము గృహ నిర్మాణ కార్యక్రమమునకు కేటాయింపబడెను. కాని రాబోవు 5 సంవత్సరములలో ప్రభుత్వము తరపునే 500 కోట్ల రూపాయలు ఈ కార్యక్రమమునకు వెచ్చింపవలసివారు.

ఈ సమస్య విషయమై మహారాష్ట్ర గృహ వసతిశాఖ మంత్రి శ్రీ హోమి జెహంగీర్ ఖాన్ కేంద్ర గృహనిర్మాణ శాఖామంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నాతోను, హెవీ ఇంజనీరింగ్, పరిశ్రమల మంత్రి శ్రీ టి. యన్. సింగ్‌తోను, ప్రణాళికా సంఘ సభ్యుడు ప్రొఫెసర్ యం. యస్. ఢాకర్‌తోను సంప్రదింపులు జరిపారని తెలుస్తున్నది.

.....

పోలీసు ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్

అహమ్మదాబాద్, జూలై 7

గత బుధవారము జునాగఢ్ జిల్లాలోని జార్‌వడ్ పట్టణములో శ్రీ సుందర్‌జి రాంజీ అనువ్యక్తి ఆత్మహత్య చేసుకొనుటను నిరోధించాలని పోలీసు ఇన్‌స్పెక్టర్‌ను గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వము సస్పెండు చేసిందని నిన్న వెలువడిన ఒక పత్రికా ప్రకటనవలన తెలుస్తున్నది.

ప్రారంభ విచారణ ముగించిన వెంటనే ప్రభుత్వము ఈ చర్య తీసుకొనినదని ఈ ప్రకటనలో కలదు.

—

మహారాష్ట్ర నాల్గవ ప్రణాళిక వ్యయం

పునః పరిశీలనకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి వ్యతిరేకత

న్యూఢిల్లీ, జూలై 7

మహారాష్ట్ర నాల్గవ పంచవర్ష ప్రణాళికలో 246 కోట్ల రూపాయలను వ్యవసాయానికి కేటాయించటాన్ని కాల్కాలికముగా ప్లానింగ్ కమిషన్ నిన్న ఆమోదించి ది. కాని, నాల్గవప్రణాళికకు నిర్ణయించిన పరిమితి 1186 కోట్ల రూపాయల మొత్తాన్నిమాత్రం, మరింత వాస్తవిక దృష్టితో, వనరులకుతగినట్లుసర్దుబాట్లు చేసుకోవటం మంచిదని సలహాఇచ్చింది.

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులైన శ్రీ అశోక్ మెహతా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్లానింగ్ కమిషన్ ప్రతినిధులు, రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ వి.వి.నాయక్, వారి మంత్రివర్గ సహచరులు పాల్గొన్నారు.

సాగు వనరులు, విద్యుచ్ఛక్తి, గ్రామాలవిద్యుత్కరీకరణ, రోడ్లు, సన్నకారు రైతులకు సహాయం ఈ కార్యక్రమాలకు కేటాయించిన మొత్తాలు సమంజసమైనవని శ్రీ నాయక్ సమర్థించారు. ఇవి జీవనాధారక్షకమైన కార్యక్రమాలు కనుక వీటి కేటాయింపులను తగ్గించవీలుండదన్నారు. గ్రామీణ, సాగువనరులు, గ్రామీణప్రాంతాలకు విద్యుత్ సరఫరా కావాలనేవి ప్రజల ప్రధాన కోరికలన్నారు శ్రీ నాయక్.

ఉన్నవనరులబట్టి గాక, అవసరాన్ని బట్టి ప్రణాళికను రూపొందించాలన్న ప్రణాళికా సంఘంవారి అభిప్రాయంతో కాకేకీభవిస్తున్నానని తెలుపుతూ, ముఖ్యమంత్రి కాదు రూపొందించిన ప్రణాళికలో వ్యవసాయం, సాగు వనరులు, విద్యుత్‌లకు ప్రాధాన్యతఇవ్వబడి వరి గనుక, అదిఉత్పత్తి అవసరాలననుసరించి వున్నదని అన్నారు.

.....

సర్ విన్‌స్టన్ చర్చిల్ నివాసగృహం త్వరలోనే వేలం

లండన్, జూలై 7

సర్ విన్‌స్టన్ చర్చిల్ నివసించిన లండన్‌లోని నివాస గృహాన్ని ఈ సంవత్సరం వేలంవేస్తారని నిన్న ప్రకటించారు. ఈగృహంలోనే చర్చిల్ చనిపోయేవరకు వున్నారు.

చర్చిల్ కలిగిన న్యూచాపెల్ స్టడీ గృహాన్ని, లేలాండ్ వ్యవసాయక్షేత్రాన్నికూడా పై గృహంతోపాటు వచ్చే అక్టోబర్‌లో వేలంవేయవచ్చని లండన్ ఆక్షనీర్ సంస్థ ప్రకటించింది.

28 హైడ్‌పార్క్ దగ్గరవున్న ఈ నివాసగృహం ప్రక్కనే వున్న మరో భాగంలోకి చర్చిల్ విధవభార్య తమ నివాసస్థానాన్ని మార్చుకుంటారు.

జనాభా పెరుగుదలను అరికట్టాలి

అప్పుడే ఆకలి, ఆహారం కొరత నిర్మూలితమవుతుందని డాక్టర్ బి. ఆర్. సేన్

జెనీవా, జూలై 7

ఆకలి సుపోషకాహారం కొరత నిర్మూలింపబడి పరిస్థితులు మెరుగవాలంటే జనాభా పెరుగుదలనునిరోధించి యథాస్థితిలో జనసంఖ్య ఉండేలా చేయడం తగునని సమితి ఆహార వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ డా॥ బి. ఆర్. సేన్ అభిప్రాయపడినారు.

సమితి ఆర్థిక సాంఘిక సమితి 39వ సమావేశంలో ప్రసంగిస్తూ డా॥ సేన్ అభివృద్ధి సాధనకృషిలో నిమగ్నమై ఉన్న దేశాలలో జనాభా తీవ్రగతిన పెరుగుతుండటం అభివృద్ధికి ఆటంకమని జనాభా పెరుగుదలను నిరోధిస్తే ఆహారోత్పత్తిని జాతీయ ఆదాయాన్ని హెచ్చించడం సాధ్యం కాగలదని తెలిపారు.

గడచిన ఏడు పంచవర్షాలనుండి ప్రపంచ ఆహార స్థితి జనాభాతోపాటు హెచ్చడంలేదని వ్యవసాయఉత్పత్తుల ధరలు గూడా స్థిరీకరించబడాలని వీరు సూచించారు. రైతులకు వారి ఉత్పత్తుల హెచ్చించడానికి తగు ప్రోత్సాహాన్నివ్వాలని గూడా సూచించారు.

-o-

ప్రాక్ - పశ్చిమరాజ్యాల మధ్య వ్యాపారాభివృద్ధి

జెక్సాస్, జులై 7

యునయిటెడ్ స్టేట్స్ ప్రతినిధి వర్గం ఒకటి మాస్కో ఇతర కమ్యూనిస్టు దేశాలముఖ్యపట్టణములను సందర్శించి ప్రాక్-పశ్చిమ దేశాలమధ్య వాణిజ్యము పెంపొందుటకుగల అవకాశముల పరిశీలించగలదు. యు. యస్. వాణిజ్యశాఖ కార్యదర్శి జాన్ కానార్, సెనేట్ వాణిజ్య మండలి చైర్‌మెన్ సెనేటర్ వారన్ మెగ్‌నూసన్ వాణిజ్య సంబంధాలఅభివృద్ధి పరచేవిషయం చర్చించారు. వీరు మరియు యు యస్. కాంగ్రెసు సభ్యుడు ఓరన్ హారిస్ పైభ్యాదంలో మూడవ సభ్యుడుగా ఉంటారు.

--o--

రాజమండ్రిలో కిరోసిన్ వ్యాపారస్తుని అరెస్టు

రాజమండ్రి, జూలై 7

కిరోసిన్ ధర ఉత్తర్వును ఉల్లఘించినందుకుగాను భారత రక్షణ నిబంధనల క్రింద నిన్న ఇచ్చట ఒక కిరసనాయిలు వర్తకుడు అరెస్టు చేయబడినాడు.

సబ్ కలెక్టర్ కె. ఆర్. వేణుగోపాల్ కిరోసిన్ హోల్‌సేల్ వ్యాపారస్తుని దుకాణంపై దాడిచేసి కొన్ని పదార్థాల స్వాధీనం చేసుకొని ఆ దుకాణం సీలుచేశారు.

--o--

త్వరలోనే రిపబ్లిక్‌గా మలావీ అవతరణ

డా॥ హాస్టింగ్స్ బండా ప్రకటన

లింబే (మాలావి), జూలై 7

బ్రిటిష్ కామన్‌వెల్తుకు చెందిన మలావీ దేశం త్వరలోనే రిపబ్లిక

కాశ్మీర్ వివాదాన్ని కూడా భారత-పాక్‌లు పరిష్కరించుకోవాలి

కామన్స్‌సభలో లేబరుపార్టీ సభ్యుడు జాన్సన్ సూచన

లండన్, జులై 7

భారత- పాకిస్తాన్‌లమధ్య కచ్ బాడువ ప్రాంతంపై జరిగిన ఒప్పందం దృష్ట్యా కాశ్మీర్ వివాదాన్ని కూడా పరిష్కరించడానికి ఈ ఉభయదేశాల మధ్య మళ్ళీ సంప్రదింపులు జరపడానికి బ్రిటన్ ప్రభుత్వం ప్రయత్నించాలని లేబర్ పార్లమెంటు సభ్యులు కొలిన్ జాక్సన్ అభ్యర్థించారు

కచ్ బాడువ ప్రాంతం ఒప్పందం ఒకరకంగా ఈఉభయదేశాలమధ్య శాంతి సుహృద్భావ వాతావరణాన్ని సృష్టించిందని ఈలాంటి స్నేహ వాతావరణాన్ని పెంపొందించడానికి ప్రయత్నాలు జరగడం అవసరమనే తాను కూడా భావిస్తున్నానని కామన్వెల్తు కార్యదర్శి ఆర్థర్ బ్లాట్‌మేలీ సమాధానం చెప్పారు. అయితే ఈవిషయం పట్ల ఆరెండు దేశాలు మొదలు అసక్తికనపర్చాలని, బ్రిటన్ సహాయంవారికి ఎల్లప్పటికీ వుంటుందని కూడా ఆయన అన్నారు.

— —

సుభాస్ కుమార్తె అనితాబోస్ వివాహం

వియన్నా, జులై 7

భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కీర్తిశేషులయిన సుభాస్ చంద్రబోస్‌కుమార్తెకుమారిఅనితాబోస్ ఒక అమెరికన్ విశ్వవిద్యాలయములోని అసిస్టెంటు ప్రొఫెసరీ ను వివాహమాడినది-

ఫాపెండ్లి కుమారుడు డా: మార్టిన్ ఫ్ 26 సంవత్సరముల యువకుడు ఇతను ఆస్ట్రియాదేశములో జన్మించాడు.

కుమారిబోస్ తన ఆస్ట్రియాదేశపు తల్లితో కలిసి వియన్నాలో నివసించుచున్నది. ఇచ్చట విశ్వవిద్యాలయమందు ఇటీవలే న్యాయశాస్త్రవిద్యను పూర్తిచేశారు.

వీరి వివాహమునకు ఆస్ట్రియా దేశములోని భారతీయ దౌత్యప్రతినిధి శ్రీ పి. యన్. హక్సర్ హాజరయినారు.

కృష్ణదేవరాయ పాలిటెక్నిక్, వనపర్తి

మహబూబ్‌నగర్ జిల్లా (ఆం. ప్ర)

కమర్షియల్ ప్రాక్టీసులో 2వ సంవత్సరపు నేషనల్ డిప్లొమా కోర్సుకు 1965-66 సంవత్సరమునకు ప్రవేశమునకై దరఖాస్తులు కోరబడుచున్నవి.

విద్యాయోగ్యతలు: యూనివర్సిటీకోర్సు చదువుటకు అర్హతతో హైస్కూల్.ఎస్.సి/ఎస్. ఎస్. ఎల్. సి/మెట్రిక్యులేషన్ స్కీము. ఉన్నత యోగ్యతలు గలవారు కూడా దరఖాస్తు చేయవచ్చును.

వయస్సు: అభ్యర్థులు 1-7-65కు 18 సం॥రముల లోపు 21 సం॥ పై వయస్సు కలిగియుండకూడదు షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు తరగతుల అభ్యర్థులకు 8 సం॥ గరిష్ఠ వయఃపరిమితి సడలింపుగలదు.

అన్ని వివరములతో దరఖాస్తు ఫారములు రు. 2-25 పోస్టుద్వారా లేక రు. 2-00, ఆఫీసు కౌంటర్‌లో చెల్లించి దిగువ సంతకం చేసిన వారి నుండి పొందవచ్చును. ప్రవేశానికి దరఖాస్తులు పొందే ఆఖరు తేది: 26-7-1965 బాలురు, బాలికలు దరఖాస్తు చేయవచ్చును.

సవరణ

తెలంగాణ ప్రాంతంలో 26-6-1965 న జరిపిన మల్టీ పర్పస్ పరీక్షకు హాజరయిన విద్యార్థులకు మాత్రమే ఎల్. సి ఇ ఎల్. ఎమ్. ఇ ఎల్. ఇ. ఇ. కి పోయె సివిల్ మెకానికల్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ 3 సం॥ డిప్లొమా కోర్సులలో ప్రవేశముకొరకు దరఖాస్తులు స్వీకరించే ఆఖరు తేదీని 26-7-65 వరకు పొడిగించనైనది.

ప్రిన్సిపాల్

తన భవిష్యత్తుకు సురక్షితమైన పునాదులు మీరు వేయగలరని అతడు మీ పైన ఆశలు పెట్టుకొనివున్నాడు. అతనిపేర మీరు ప్రతి నెలా సేవింగ్స్ అకౌంట్‌లో కష్టో మొత్తం చిన్నదే అయినా అతనితోపాటు అది పెరుగుతుంది. అతను పెరిగినకొద్దీ అతని స్కూలు ఫీరం కట్టడానికి, పుస్తకాలు, యూనిఫారమ్‌లు కొనడానికి, ఆతర్వాత కాలేజి చదువు ఖర్చులకు ఆయ్యే డబ్బు దానిలోనే వానగూరుతుంది.

అయితే మీరు ఇప్పుడే సేవింగ్స్ ప్రారంభించడం అతిముఖ్యం.

మీకు సమీపంలోగల అలహాబాద్ బ్యాంక్ బ్రాంచిలో స్పెషల్ చిల్డ్రన్స్ సేవింగ్స్ స్కీము వుంది.

ప్రాచీన భారతీయ బాంకింగ్ పైనీర్ బ్యాంకు

అలహాబాద్ బ్యాంకు లిమిటెడ్

(రాష్ట్ర బ్యాంకు ఎసోసియేషనుతో)

స్థాపన 1865

కాన్పూర్‌లో కార్మిక విషయాల ప్రాంతీయ సంస్థ

కేంద్ర మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యచే ప్రారంభోత్సవం

కాన్పూరు, జులై 7

కాన్పూరులో పశ్చాటయినకార్మిక విషయాల ప్రాంతీయ సంస్థకు కేంద్ర కార్మిక, ఉపాధికల్పనశాఖమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఈవేళ సాయంత్రము లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరిపారు. ఈ ప్రారంభోత్సవ సమావేశానికి ఆయనే అధ్యక్షత వహించారు. అధ్యక్షోపన్యాసమిస్తూ, "కార్మిక సమస్యలను గురించి శాస్త్రీయమయిన పద్ధతులలో పరిశీలన, పరిశోధన కొనసాగించడానికి జరుగుతున్న కృషిలో ప్రథమ చర్యకింద ఇటువంటిసంస్థలు నెలకొల్పబడుతున్నాయన్నారు." శ్రీ సంజీవయ్య అంగబలం వినియోగం దృష్ట్యా పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై శాస్త్రీయమయిన పరిశీలన కొనసాగించడానికి అవకాశాలు కల్పించే సంస్థల ఆవశ్యకత ఈనాడు అందరూ గుర్తించారు పరిశ్రమలలో మానవుల శక్తి సామర్థ్యాలు వృథాకాకుండా చూడడం అవసరం కాబట్టి. పారిశ్రామిక వంతమైన ఇతరదేశాల అనుభవాలను బట్టి ప్రాంతభేదాలలో కలిగే పోరపాట్లు మొదలయినవి లేకుండా చేసుకోవాలి, అన్నారు.

పారిశ్రామిక వివాదం

హైదరాబాదు, జులై 7

బడీ చర్లలోని న్యూ స్వదేశీఆయిల్ మిల్సు అండ్ రిఫైనరీ యాజమాన్యం వారికి, కార్మికులకు మధ్య తలెత్తిన పారిశ్రామిక వివాదాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీర్చుకయి హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానానికి పంపించింది.

అభ్యంతరకర ప్రచురణల జప్తు

హైదరాబాదు, జులై 7

రావల్పిండిలోని పాకిస్తాన్ ప్రభుత్వ సమాచారశాఖ ప్రధాన అధికారి చేత కరాచిలో పైమ్స్ ప్రెస్‌లో ముద్రించబడినపాకిస్తాన్ న్యూస్‌పైజెస్టుఅన్న పేరుగల పత్రికల శాఖలను జప్తుచేస్తూ భారత ప్రభుత్వ హోం మంత్రిత్వశాఖ చేసిన ఉత్తర్వు ఆంధ్ర ప్రదేశ్ గజెటులో పునర్ముద్రించబడుతున్నది.

నాగా సమస్య

శాంతియుత సంప్రదింపుల ద్వారా పరిష్కరించటమే ప్రభుత్వ ధ్యేయమని శ్రీధర్మవీర

కోహిమా, జులై 7

కేంద్ర మంత్రి మండలి కార్యదర్శి, నాగాలాండ్ శాంతి సంప్రదింపులలో పాల్గొంటున్న ప్రభుత్వ ప్రతినిధి వర్గ నాయకులు అయిన శ్రీ ధర్మవీర ముఖ్య మంత్రి శ్రీ పీలు ఆవోతోమా వారి మంత్రి మండలి సహచరులతోమా సంప్రదింపులు జరిపారు.

వీరు నాగాలాండ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, ఇతర అధికారులను కలుసుకొన్నారు

నాగాలాండ్ శాంతి సంప్రదింపులు ప్రారంభం కావటానికి కారకులయిన బాప్టిస్టు చర్చి నాకుల కొందరిని కూడా కలుసుకున్నారు

శ్రీ ధర్మవీర నిన్న మిల్లాగ్‌లో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ "ఆము నాగా సమస్యను విశాల దృక్పథంతో పరిశీలిస్తున్నానని నాగాలాండ్ సందర్శించిన సందర్భంలో అచ్చట ప్రజలను కలుసుకొని, వారి అభిప్రాయాన్ని తెలుసుకొన్నామని చెప్పారు. ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించటమే ప్రభుత్వ లక్ష్యమని వీరు ప్రకటించారు. "మనంగాంధీ వాదులం" సమస్యను శాంతియుత సంప్రదింపుల ద్వారా పరిష్కరించాలనే ఆశయానికి అకితమైన వారం"అన్నారు

తాము నాగాలాండ్‌లో జరిపిన సంప్రదింపులు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని శ్రీ ధర్మవీర పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

బియ్యము, వడ్ల ధరల కంట్రోలు రద్దు

బీహారు మంత్రి వర్గ నిర్ణయం

పాట్నా, జులై 7

బియ్యం మిల్లుల మీద విధిస్తున్న లెవని రద్దు చేయటానికీ, బియ్యమూ, వడ్ల ధరల నిర్ణయ ఆర్డరును రద్దు చేయడానికీ, బీహారు రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించిందనీ, ఈ నిర్ణయం జులై తొమ్మిదవ తేదీ నుండి అమలులోనికి వస్తుందనీ తెలియవస్తున్నది.

ప్రస్తుతం రాష్ట్రంలోని ఆహార పరిస్థితి దృష్ట్యా, ఇట్టి చర్యలు తీసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వ ఆహార మంత్రి ఇచ్చిన సలహా ననుసరించి రాష్ట్ర మంత్రి వర్గం ఇట్టి నిర్ణయానికి వచ్చింది.

ఎంత ధాన్యం రవాణా అవుతున్నదో తెలుసుకోవటానికి వీలుగా రైలు, రోడ్డు, నదీ మార్గాల ద్వారా జరిగే ఆహార ధాన్యాల రవాణాను ప్రభుత్వం నియమిత పరుచ నిశ్చయించింది.

యు. పి. మాజీ ముఖ్య మంత్రి శ్రీసి.బి.గుప్తాకు లీగల్ నోటీస్

లక్నో, జులై 7

ఉత్తర ప్రదేశ్ స్థానిక పరిపాలన మంత్రి శ్రీ చతుర్భుజ్‌సింగ్ తరపు న్యాయవాది పంపిన లీగల్ నోటీసు తనకు అందినదని నిన్న ఢిల్లీ నుండి రాగానే మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి. బి గుప్తా వెల్లడించారు.

శ్రీ శర్మకు ఒక స్త్రీతో అక్రమ సంబంధం వున్నదని శ్రీ గుప్తా వదంతి లేవదీసి ఆయన గౌరవ ప్రతిష్ఠలకు భంగం చేకూర్చడానికి శ్రీ శర్మ న్యాయవాది తన లీగల్ నోటీసులో వివరించాడు.

దానికి తగిన జవాబు ఇవ్వవలసిందని తాను తన న్యాయవ్యాదిని కోరినట్టు శ్రీ గుప్తా పత్రికల వారితో చెప్పారు,

శ్రీశైలములో వాడకం నిమిత్తం బంగారం

జూలై, ఆగస్టు- సెప్టెంబరు మాసాల పర్మిట్లు

బొంబాయి, జులై 7

ప్రభుత్వఆమోదం పొందిన వర్గాలకిందకువచ్చే పరిశ్రమలలో వాడకం నిమిత్తం బంగారం కొనుక్కోడానికి 1965 జూలై, ఆగస్టు, సెప్టెంబరు మాసాలకుగాను బొంబాయిలోని స్వర్ణనియంత్రణ వ్యవహారాల నిర్వహణాధికారి ప్రాంతీయ కార్యాలయం పర్మిట్లు జారీచేస్తుంది. ఇందు నిమిత్తం వాడకందారులు దరఖాస్తులను 1965 జూలై 31వ తేదీలోగా బొంబాయిలోని స్వర్ణనియంత్రణవ్యవహారాల నిర్వహణాధికారి ప్రాంతీయ కార్యాలయానికి పంపుకోవాలి వారు తమ దరఖాస్తులలో పాతపర్మిట్లు ఏవయినాఉంటే వాటి వరుసనెంబరు అవి జారీచేసిన తేదీలతోపాటు తాము బొంబాయి, న్యూఢిల్లీ, మద్రాసు, కలకత్తా, వారణాసి, హైదరాబాదు, ఆగ్రా సూరత్ మచిలీపట్నం, అమృతసర్, బెంగుళూరు, ఫిరోజాబాద్, రాజమండ్రిలోగల ఇండియా స్టేట్ బ్యాంకు శాఖలలో దేనినుంచి ఈ బంగారం కొనదలచిందీ తెలియచెయ్యవలసి ఉంటుంది.

నాగపూర్‌మీదుగా ప్రధాని శాస్త్రి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, జులై 7

ప్రధాని లాల్ బహద్దుర్ శాస్త్రి ప్రత్యేక విమానంలో నేడు నాగపూర్ మీదుగా ఢిల్లీకి బయలుదేరారు

వీరివెంట ఈ విమానంలో వీరి సతీమణి లలితాశాస్త్రి కేంద్ర ఆరోగ్య మంత్రిణి డాక్టర్ సుశీలానయ్యర్ వెళ్ళారు.

నాగపూర్‌కు 45 మైళ్ళ దూరంలో గల పౌనార్‌లో ఆచార్యవినోబాభావే ప్రధాని శాస్త్రి కలుస్తారు. ఈ రాత్రి ఢిల్లీకి బయలుదేరేముందు నాగపూర్‌లో బహిరంగసభలో ప్రసంగిస్తారు.

బేగంపేట విమానాశ్రయములో రాష్ట్రగవర్నర్ పట్టాభానువిశ్వాస్ ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి మంత్రి మండలిసభ్యులు హైదరాబాదు నగర మేయర్ ఎం. ఆర్. శ్యామరావు ప్రెస్ ముఖ్యులు వీరికి వీడ్కోలు చెప్పారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో "చరిత్ర గోష్ఠి"

హైద్రాబాదు, జులై 6

ఉస్మానియా విశ్వవిద్యాలయములో ఈ నెల 23,24 తేదీలలో జరుప నిశ్చయించిన చరిత్ర గోష్ఠిలో ప్రఖ్యాత అమెరికా దేశ చరిత్ర రచయిత ఇంకా ఇతర గ్రంథములను రచించిన డాక్టరు ఆలను నెవిన్సు ప్రధానముగా ప్రసంగిస్తారు. అమెరికను పరిశోధన కేంద్రమువారిచే యు సైటెడు స్టేట్సు సమాచార శాఖవారిచే సంయుక్తముగా ఏర్పాటుచేయబడినఈ గోష్ఠియందు దక్షిణ భారత విశ్వవిద్యాలయములలో చరిత్ర బోధించు అధ్యాపకులందరు పాల్గొందురని ఆశిస్తున్నారు,

జమైకాలో కామన్వెల్తు ఆర్థిక మంత్రుల సమావేశం

సెప్టెంబరులో జరుగుతుందని క్లెడివిన్ హ్యూగ్స్ ప్రకటన

లండన్, జులై 7

కామన్వెల్తు ఆర్థిక సలహా మండలి మంత్రిత్వ సమావేశం వచ్చే సెప్టెంబర్‌లో జమైకాలో జరుగుతుందని, దానికి ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయని నిన్న కామన్స్ సభలో కామన్వెల్తు వ్యవహారాల స్టేటుమంత్రి క్లెడివిన్ హ్యూగ్స్ ప్రకటించారు.

సాధారణముగా వాణిజ్య వ్యవహారాలను చర్చించే ఆర్థిక సలహా మండలి కాకుండా, వాణిజ్యమంత్రులు చర్చించడము వల్ల ప్రయోజన మేమిటని మాజీ కామన్వెల్తు కార్యదర్శి డంకన్ సాండిస్ (కన్సర్వేటివ్) ప్రశ్నించారు.

కామన్వెల్తు వాణిజ్య వ్యవహారాలను చర్చించడానికి కామన్వెల్తు దేశాల అధికారులు మొదలు సమావేశమై ముసాయిదాను రూపొందించినతరువాత కామన్వెల్తు దేశాల ఆర్థికమంత్రులు సమావేశం జరుపడం ఉచితమని ఇటీవల జరిగిన కామన్ వెల్తు ప్రధాన మంత్రుల సమావేశములో నిర్ణయించారని క్లెడ్ విన్ హ్యూగ్స్ జవాబిచ్చారు.

గ్రామదాన అభివృద్ధి సొసైటీలు

స్థాపనలవకాశాల పరిశీలన

వారణాసి, జులై 7

గ్రామదానోద్యమానికి దానము చేయబడిన గ్రామాలలో గ్రామదాన అభివృద్ధి సొసైటీలను ఏర్పాటు చేయటాన్ని కార్మి ప్లానింగు కమిషన్ ఆలోచిస్తున్నట్లు తెలియ వస్తున్నది.

గ్రామాల ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచటమే ఈ సొసయిటీల స్థాపనలోని ప్రధానోద్దేశం.

ఈమధ్య ప్రణాళికా సంఘపు ఉపాధ్యక్షులు శ్రీ అశోక మెహతాను సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ కలుసుకున్నారు ఈ సందర్భములో ఉభయులూ ఈ విషయాన్ని చర్చించినట్లు సర్వోదయ సంస్థ వారు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొనబడి ది.

రాకపోకలు

ముఖ్యమంత్రి భద్రాచలం సందర్శన

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 12వ తేదీ ఉదయం 10-30 గంటలకు బయలుదేరే ప్రత్యేక రైలులో భద్రాచలానికి రాష్ట్రపతితో పాటుగా వెళ్తారు. కొత్తవంతెన ప్రారంభోత్సవములో పాల్గొని దైవ సందర్శనం చేసుకుని 18వతేది సాయంకాలానికి రాష్ట్రపతితో పాటు రాజధానికి తిరిగివస్తారు.



హైదరాబాద్-ఎ

శుక్రవారం జులై 9

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా,7-15 సంకీర్తనం, 7-20 గాంధీమార్గము (విజయవాడనుండిరిలే), 7-45 బెంగాలీ బాయ్: ఖయాల్, 8-00 అం-వా, 8-15 లలితసంగీతం, 8-30 వి. హేమకుసుమ: వీణ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండిరిలే), 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 చిత్ర సీమ, 2-10 ఉ-వా, 2-20 విలాయత్ హుస్సేన్ ఖాన్, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వస్తుశాంతము, 6-20 హైదరాబాదు బి వలె, 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ బి వలె, 8-55 వస్తుశాంతం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 సాహిత్యసంధిని, 9-45 బెంగాలీబాయ్: ఖయాల్, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి. 8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

మ॥ 11-45 హైదరాబాద్ ఎ వలె, 12-05 ప్రసార సమాప్తి.

12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 వి. అంకయ్య, 2-30 ప్రసార సమాప్తి.

60.19 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20) గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 జయభేరి (రూపకం), 7-45 కర్ణాటక సంగీతకచేరీ (మద్రాసునుండిరిలే), 8-55 హైదరాబాదుఎవలె, 9-15 త్యాగయ్య పదాలు: నిలయ విద్యాంసులు 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 వి. హేమకుసుమ: వీణ 10-30 హైద్రాబాదు ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: (హైదరాబాదునుండిరిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ఈవెలపాట, 7-20 గాంధీమార్గము, 7-45 ఎస్.సి. సౌందరవల్లి, 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం (హైదరాబాదు నుండిరిలే), 8-30 హైదరాబాద్ వలె, 9-00 ప్రసార సమాప్తి

మ॥ 11-30 రాష్ట్రగానం, 11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-05 వీణ: నిలయవిద్వాంసుడు, 12-15 వార్తలు- వ్యాఖ్యలు, 12-30 కార్మికులకార్యక్రమము 1-00 వనితావాణి 1-40హిం-వా, 1-50తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వస్తుశాంతము, 6-20) గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 జయభేరి (రూపకం), 7-45 సంగీతకచేరీ,(మద్రాసునుండిరిలే), 8-55 వస్తుశాంతం, 9-00ఆంగ్లంలో వార్తలు, 9-15 ఆంగ్లంలో, 9-25 విరామ సంగీతం, 9-30 సాహిత్యసంధిని (హైదరాబాదు నుండి రిలే), 9-45 ఎస్.సి. సౌందరవల్లి, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

కేరళలో కలరా వ్యాధి ఉధృతం

త్రివేండ్రం జులై 7

అధికారవర్గాల సమాచారం ప్రకారము కేరళ రాష్ట్రంలో జూన్ ఒకటవ తేదీకు ది నిన్నటివరకూ కలరావ్యాధి సోకి 247మంది మరణించారు. మరణించినవారిలో అధికులు(187) త్రిచూరు జిల్లా వారు.

కన్ననూర్, పాల్ఘాట్ జిల్లాలలో తప్ప, రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాలలో కూడా కలరావ్యాధి సోకుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్ గంజ్ హైదరాబాదు

ఫోన్ నెంబరు 42262

7-7-1965

తెల్లజొన్నలు	69-00 72-00
పచ్చజొన్నలు	62-00 64-00
పసుపు	85-122
కందులుపెద్దవి	88-00 87-50
యెర్రకందులు	74-00 75-00
పెసళ్లు	85-00 91-00
మినుములు	60-65
శనిగలు	116-118
వులువలు	58-61
బెల్లం	86-48
మిర్చి	160-200
చింతపండు	150-200
వుల్లిగడ్డ	12-50 17-00
బన్సీ గోధుమలు	112-120
యెర్రగోధుమలు	90-95
మక్కాగోధుమలు	102-104
కుసుమలు	72-00 75-00
నువ్వులు	140-189
యిలాతిపలుకు చిన్నది	108-117
.. పెద్దది	140-141
ఆముదాలు	72-82
పత్తిగింజలు	51-54
కందిపప్పు పెద్దది	117-120
చిన్నకందిపప్పు	100-104
మినుపపప్పు	88-89
పెసరపప్పు	115-119
శనిగపప్పు	128-138
సిరిశనగపప్పు	112-118
ధనియాలు	150-170
యిలాతికాయ	85-100
తెల్ల అనుములు	68-65
దేశీమిర్చి	182-150
పాతచింతపండు	125-145
ఎల్లిగడ్డ	50-82
తెల్లఉల్లిగడ్డ	19-20
లోమ	65-70
కాడిపసుపు	80-85
ఎర్రనువ్వులు	150-151
మూనె	26-50
కల్లిపిండి	81-00
యెరండికల్లి	24-00
ఆముదము	17-50

ఆల్జీరియా సైనిక విప్లవానికి కారణం

టాంజానియాలోని ఆల్జీరియా ప్రతినిధి వివరణ

దారెస్సలామ్, జులై 7

ఆల్జీరియా మాజీ అధ్యక్షులు బెన్ బెల్లాను పదవీభ్రష్టం చేసిన ఆల్జీరియా సైనికవిప్లవంఆఫ్రికాఆసియామహాసభ ద్వారా బెన్ బెల్లా తన కీర్తి ప్రతిష్ఠల ఇనుమడించు కొనకుండా చేయడానికే జరుపబడినదని టాంజానియాలోని ఆల్జీర్సు రాయబారి ఎం. నౌరుద్దిన్ జౌదీ తెలిపారు

బెన్ బెల్లా పదవీ భ్రష్టం చేయబడినంత మాత్రాన ఆల్జీరియా అనుసరించే విధానాలలో మార్పేమీ ఉండబోదని ఆఫ్రికానుకూల ఉద్యమాలకు ఆఫ్రికాలో పోర్చుగల్ వలసపాలన వ్యతిరేక పోరాటానికి తమ మద్దతు ఉండగలదని జౌదీ అన్నారు.

2వ వారం

డి. వి. ఎస్. ప్రొడక్షన్స్:

మంగమ్మ శపథం

తా॥ ఎన్. టి. రామారావు జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ

రీగల్-హైదరాబాద్

2 ఆటలు: 6-30, 9-30

—ఉషా ఫిలిమ్స్ రిలీజ్

4వ సంయుక్త వారం

రాజ్యమైన సంగీతంతో అత్యద్భుత సన్నివేశములుగల చిత్రం

మూవీ ఫేర్స్:

ఆధి రాత్ కే బాద్



తా: అశోక్‌కుమార్, రాగిణి, కైలేష్‌కుమార్, ఆగ.

దర్శకత్వం:

నానాభాయ్‌భట్

సంగీతం:

చిత్రగుప్త.

రాయల్ మినర్వా

హైదరాబాద్ సికింద్రాబాద్

రోజు 3ఆటలు: 3-30, 6-30, 9-30

—మహేశ్వరి రిలీజ్

ఈజిప్టు సైనిక విమాన ప్రమాదం

కైరో, జులై 7

ఈజిప్టు సైనిక విమానము ఒకటి కైరో సమీపంలో కూలిపోయినది. అందుగల 2గి మంది మరణించారని తెలుపబడుతున్నది ఈ విమానము మే 20 వ తేదీన పాకిస్తాన్ విమానము కూలిన ప్రదేశంలో కూలిపడినదని దీనిలో నివారంతా సైనిక సిబ్బందేనని తెలుస్తున్నది.

వర్తకునికి జరిమానా

హైదరాబాదు, జులై 7

హైదరాబాదు, శంకర్ గంజ్‌వాస్తవ్యుడు కాయగూరల వర్తకుడు శ్రీ యాదయ్య అక్రమ తూకాలు వాడినందుకుగాను హైదరాబాదు సి. సి. వ కోర్టులో, తూకాలు ఇన్‌స్పెక్టరు కేసు నమోదు చేయగా హైదరాబాదులోని క్రిమినల్ కోర్టు 8 వ మేజిస్ట్రేట్ కేసు విచారణ జరిపి ఆ వర్తకునికి రూ. 25 లు జరిమానా విధించారు,

10వ సంయుక్త వారం

తా: ఎన్. టి. రామారావు, బి. సరోజదేవి, రేలంగి, గిరిజ, కాంతారావు, పద్మనాభం, రాజశ్రీ.

సాగర్ — హైదరాబాద్ | ప్యారడైజ్ — సికింద్రాబాద్

ప్రతిరోజు 8 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు రామా ప్రభాత్ సుందర్

వరంగల్ నిజామాబాద్ ఖమ్మంమెట్

4వ సంయుక్త వారం!



తా॥ కాంతారావు, రాజనాల రాజశ్రీ, ఎల్. విజయలక్ష్మి, పద్మనాభం, బాలకృష్ణ, వాణిశ్రీ, కె. వి. ఎస్. శర్మ.

కమల్-హైదరాబాద్ | అంజలి-సికింద్రాబాద్

ప్రతిరోజు 8 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు రాజరాజేశ్వరి-వరంగల్.

—వాణి రిలీజ్.

నేడే సా॥ 6-00 గం. ప్రారంభం

రాహత్ మహల్‌లో

ఎన్. ఎ. టి. సమర్పించు:

పాండురంగ మహాత్మ్యం

(కొత్త ప్రింటు)

తా: అంజలి, ఎన్. టి. రామారావు, నాగయ్య, శివరావు, డా॥ సుబ్బారావు, బాలకృష్ణ పద్మనాభం.

నేడు 2 ఆటలు: 6-00, 9-30

శుక్ర, శని, ఆది 3 ఆటలు: 2-30, 6-00, 9-30

14 వ సంయుక్త వారం

"మైకంలోనా లేనిది ఏదిలేదు మైకంలో వున్నాను మన్నించాలి"
ప్రతివారు విని ఆనందించవలసిన పాట.

జగపతి పిక్చర్స్
అంతస్తులు
దర్శకత్వం: విమదుసూదనరావు నిర్మాత: వి. రాజేంద్రప్రసాద్ B.A.



తా: ఎ. నాగేశ్వరరావు, జగ్గయ్య, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, భానుమతి, కృష్ణకుమారి, జి. వరలక్ష్మి, ఎల్. విజయలక్ష్మి.

బసంత్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు లక్ష్మి వరంగల్ — శ్రీనివాస్ మహల్ ఖమ్మంమెట్

—వాణిశ్రీ

6 వ సంయుక్త వారం!



చిత్రశ్రీ: హైదరాబాద్ నటరాజ్: సికింద్రాబాద్
శ్రీనివాస్: వరంగల్ అశోక్: నిజామాబాద్
ప్రభాత్: ఖమ్మంమెట్టు

రోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

ఫరాకాబ్యారేజీ తూర్పు పాకిస్తాన్‌కు నష్టకారి కాదు

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

కలకత్తా, జులై 7

కలకత్తా రేవు పని చక్కగా జరిగేట్లు చేయటానికి, హుగ్లీ నది నౌకా రవాణాకు వీలుగా ఉండేట్లు చేయాలనే సంకల్పంతోనే 150 కోట్ల రూపాయల ఖర్చుతో ఫరాకా బ్యారేజీ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించబడిందని పశ్చిమ బెంగాలు ప్రభుత్వప్రతినిధి ఒకరు చెల్లడించారు.

మూడు సంవత్సరాలక్రితం ప్రారంభించబడి నిర్మాణంలోఉన్న ఈప్రాజెక్టు వల్ల తూర్పు పాకిస్తాన్‌కు యెట్టి హాని కలుగదని వీరు స్పష్టం చేశారు.

ఈ బారేజి నిర్మాణం ముగిస్తే, దానివల్ల తూర్పు పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ దెబ్బ తింటుందని తూర్పు పాకిస్తాన్ రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వ పార్టీ వాయకులు భయాందోళనలను చెల్లడించడాన్ని ఈ ప్రభుత్వ ప్రతినిధి ఈ సందర్భములో ప్రస్తావించారు.

అమెరికా స్వాతంత్ర్యోత్సవాలు

ప్రమాదాలలో మరణించిన వారిసంఖ్య పెరుగుదల

షికాగో, జులై 7

అమెరికాస్వాతంత్ర్యోత్సవాలసందర్భంలో రోడ్డు ప్రమాదాలలో మృతి చెందినవారిసంఖ్య 662 కు పెరిగినట్లు జాతీయ రోడ్డు ప్రమాదాల నివారణాసంస్థ ప్రకటించింది.

పడవప్రమాదాలవల్ల 86 గురు, ఇతర ప్రమాదాలవల్ల నీటిలో మునిగి 124 గురు మరణించారు.

నామదిన్హాపై అమెరికా విమాన దాడులు

ప్రస్తుతయుద్ధంలో తీవ్రఘట్టమని న్యూఢిల్లీలోని ఉత్తరవియత్నాం ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, జులై 7

గతవారం నామదిన్హా నగరంపయి అమెరికా జరిపిన విమానదాడులు అత్యంత ప్రమాదభరితమైనవని, ఉత్తర వియత్‌నాంకు విరుద్ధంగా జరుపుతున్న యుద్ధంలో అది తీవ్రమయిన మలుపు వంటిదని నిన్న ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ భారత్‌లోని ఉత్తర వియత్‌నాం కాన్సుల్ జనరల్ వాగుయెన్ హోవా చెప్పారు.

మొన్నటి విమాన దాడులు అమెరికా దురాక్రమణచర్యల అసలుస్వరూపాన్ని స్పష్టంగా చూపెడుతున్నాయని, బేషరతుగా సంప్రదింపులకు సిద్ధమని ప్రచారం చేస్తున్న అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ అసలుమోసం ఇప్పుడు వ్యక్తమవుతున్నదని ఆయన ఆరోపించారు.

అమెరికా తన గౌరవాన్ని కాపాడదలచుకుంటే వెంటనే ఉత్తర వియత్‌నాంపై దాడులను ఆపుచేసి, దక్షిణ వియత్‌నాంనుండి తమ సేనలను ఉపసంహరించుకోవాలి. దక్షిణ వియత్‌నాం ప్రజలు తమ వ్యవహారాలను పరిష్కరించుకో గలుగుతారు. దురాక్రమణ చర్యలను కట్టిపెట్టి, 1954 జెనీవా ఒప్పందాన్ని పటిష్ఠంగా అమలు పరచాలని హోవా కోరారు.

జులై 2 వ నామదిన్హా నగరముపై జరిపిన విమానదాడులలో ఒకడు చనిపోయాడని, 60 మంది గాయపడ్డారని నెబుతూ 1965 జులై 4 లోగా ఒక్క సంవత్సరంలో ఉత్తరవియత్‌నాం అమెరికాకు చెందిన 866 ఆధునిక విమానాలను కూలదోసిందని హోవా వెల్లడించారు.

తమదేశం అమెరికా సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించగలుగుతుందని, ఒకవేళ అవసరమైతే సోషలిస్టు దేశాల నుండి సైనికులను, ఆయుధాలను సహాయంగా తీసుకుంటామని, ఇప్పటికే రష్యా చైనాలనుండి సహాయంపొందామని హోవా చెప్పారు.

దక్షిణ వియత్‌నాంలోని మూడు మండల భూభాగంపై, 140 లక్షలలో రెండింతల జనాభాపై దక్షిణ వియత్‌నాం జాతీయ విమోచనసమితికి ప్రస్తుతం అదుపు వుందని హోవా అంచనా వేసి చెప్పారు.

ఖిలాయ్ కర్మాగార విస్తరణ

కొత్త ప్లాంటుకు ప్రారంభోత్సవం

రాయపూర్, జులై 7

ఖిలాయ్‌ఉక్కుకర్మాగారంలో 848 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన ఎగగేట్ ప్లాంటుకు మొన్న మధ్యప్రదేశ్ గవర్నరు శ్రీ కె. సి. రెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

ప్లాగ్ ప్రాసెసింగ్ ప్లాంటులో ఇది రెండవయూనిట్. బ్లాస్టు ఫర్నీసులలో పనికిరాని స్లాగ్‌ను ఉపయోగించే నిమిత్తం ఈ ప్లాంటు ఏర్పాటు చేయబడింది.

ఖిలాయ్ కర్మాగారపు ఉత్పత్తిని 25లక్షల టన్నులకు పెంచే కార్యక్రమంలో భాగమే ఈ కొత్తయూనిట్ ఏర్పాటు. మొదటి యూనిట్‌కు గత రంవత్సరం నవంబరుమాసంలో కేంద్ర ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖామాత్యులు శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవము చేశారు.

భోతబారి లంకల్లో భారతీయులపై అత్యాచారాలు

తగిన చర్యలు తీసుకోవలసిందని పాక్‌కు భారత్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 7

తూర్పు పాకిస్తాన్‌లోని రంగపూర్ జిల్లాలోఉన్న భోతబారిలోని రెండు లంకలలో నివసిస్తున్న భారత జాతీయులపట్ల జరుగుతున్న అత్యాచారాలను ఆపివేయడానికి వెంటనేతగుచర్యలను తీసుకోవలసిందని పాకిస్తాన్‌కు భారతప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

న్యూఢిల్లీలో ఉన్న పాకిస్తాన్ హైకమీషనర్‌కు భారత విదేశాంగశాఖ వారు నిన్న ఒకపత్రాన్ని అందచేశారు ఆ పై లంకలలోఉన్న భారతీయులను ఖాళీచేయమని గుండాల ద్వారా బెదిరించి కొట్టడానికి కూడా తయారవుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఈ రకమయిన బెదిరింపులు అక్కడి భారతీయులకురక్షణలేకుండా భయాందోళనలను కలిగిస్తున్నాయనీ, శాంతి భద్రతల కోసం దుండగీళ్ళపై పాక్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని శిక్షించాలని ఈ పత్రంలో ప్రభుత్వము కోరింది.

అల్జీరియా నూతన ప్రభుత్వానికి అమెరికా పరిగణన

వాషింగ్టన్, జులై 7

బౌమిడీన్ నాయకత్వాన ఏర్పడిన అల్జీరియా ప్రభుత్వాన్ని తాను గుర్తించినట్లు అమెరికాప్రభుత్వం ప్రకటించింది. అల్జీరియా ప్రభుత్వముతో సహకారం నెరపటానికిగల అవధులను పరిశీలించ నిశ్చయించినట్లు కూడా ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ప్రభుత్వ ప్రకటనను విడుదలచేస్తూ, స్టేట్ డిపార్టుమెంటు ప్రతినిధి, "అమెరికాప్రభుత్వం అల్జీరియాప్రభుత్వాన్ని గుర్తిస్తుంది. ఉభయ ప్రభుత్వాలమధ్య నున్న దౌత్యసంబంధాలకు ఎట్టి అంతరాయమూ కలుగలేదు" అని చెప్పారు.

ఉత్తర ఇటలీలో తిరిగి తుఫాను బీభత్సం

రోమ్ జులై 7

పోనదీడెల్టాప్రాంతంలో నిన్న రేగిన తుఫానువల్ల చెట్లకూటివేళ్ళతో పెకలించి పడ్డాయి. ఇంటికప్పు విగిరి పోయాయి. దీనివల్ల ఉత్తర ఇటలీలో మృతుల సంఖ్య మరికొంత పెరిగింది.

కోడుగుడ్డు పరిమాణంలో ఉన్న వడగల్లు పడటంవల్ల విశాల భూభాగంలో పంటలు నాశనమైనాయి. టెలిఫోన్ తీగెలు తెగిపోయాయి.

పోర్డో టోలీరేవులో స్నానమాడుతున్న వ్యక్తిఒకరు సుడిగుండంలో చిక్కుకుని చనిపోయాడు.

ఈ తుఫాను అడ్రియాటిక్ సముద్రం మీదుగా వచ్చింది మొన్ననే సుడిగాలి తెగలు తెగలుగా బలంగా వీచటంవల్ల ఉత్తర ఇటలీలో పన్నెండు మంది చనిపోయారు. నిన్నటి తుఫానువల్ల మరణించిన తొలి వ్యక్తి 14 సంవత్సరాల బాలుడు.

బాధితులకు సత్వరమే అవసరమైన సహాయాన్ని అందచేయమని ఇటలీ అధ్యక్షులు గియసెపే సారాగాంట్ దేశీయశాఖా మాత్యుని కోరారు.

భారత విమానదళ విమాన ప్రమాదం

న్యూఢిల్లీ జులై 7

పూనాకు 12 మైళ్ళ దూరంలోగల చాకన్ వద్ద నిన్న ఉదయం భారత విమానదళ విమానంకూలి దరీనిలోగల ఒకేఒక పైలట్ సురక్షితంగా బయటపడ్డాడు.

దేవాన్ దేవిడి వద్ద
11-7-1965 ఆదివారం
ఉ॥ 10-0 గం॥ గొప్పవేళం

పెద్ద మొత్తములో గల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, కరుగేటెడ్ షీంక్ షీట్స్, బరన్ గర్డర్స్, ఉపయోగపడిన దేవిడీల నిర్మాణపువస్తువులు, ఫర్నీచర్ బ్రాకరీ, అలంకరణ వస్తువులు, డ్యూరీలు, సైకిల్స్, పాత ఫ్యాన్లు, ఇతర ఉపయోగకరమైన, గృహోపకరమైన వస్తువులు గలవు.

జులై 10 శనివారం తనిఖీ.

కె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్
ఫోన్ నెం: 44111.

రేపే మధ్యాహ్నం 12-30 కు గొప్ప విడుదల

మీ హృదయాల్లో కలకాలం నిలువగల పురుషుని వైచిత్యం, స్త్రీ విషాదం మనోజ్ఞ సాంఘిక గాథగా చిత్రించిన ఉత్తమ సంగీతమయ కుటుంబసమస్యా చిత్రం

మహిపతా పాస్ సమర్పించు: * పూర్ణిమ *

దర్శకత్వం: నరేంద్రసూరి.
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.

కథ, సంభాషణలు: ఎస్. ఎమ్. అబ్బాస్.



తా: మీనాకుమారి, ధర్మేంద్ర, అనితాగుహ, నజీర్ హుసేన్, దుర్గాఖోటె, హనీఇరానీతో ప్రవీణ్ చౌదరి, జాబ్లు మహమూద్.

నౌరంగ్ ఏర్ కండిషన్డు, హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

రేపటినుండి ఆదివారం వరకు ప్రతిరోజు 4 ఆటలు:
మ॥ 12-30, 3-30, 6-30, 9-30

అడ్వాన్సు బుకింగ్:
నౌరంగ్ (హైద్రాబాద్) ఉ॥ 11 నుండి 1 గం॥ మరియు 3 నుండి 8 వరకు
మినర్వా (సికింద్రాబాద్) ఆటల వేళలలో.

మరియు లా మూర్



తా॥ కాంతారావు, రాజశ్రీ, రామకృష్ణ, రాజనాల, డా॥ ప్రభాకరరెడ్డి, సత్యనారాయణ, చదలవాడ, రాజబాబు, వాణిశ్రీ, యల్. విజయలక్ష్మి, మీనాకుమారి.

అశోక్ - హైద్రాబాద్ ★ రాజేశ్వర్ - సికింద్రాబాద్

నేటి నుండి ఆదివారం వరకు ప్రతిరోజు 4 ఆటలు: 11.00, 2.30, 6.00, 9.30

మరియు మార్కండేయ - వరంగల్

Edited, Printed and published by N. NarothamReddy M. A.
for the Golkonda Publications Ltd.
Golkonda Printing Press, Hydrabad (A.P.)

కార్యదర్శి కార్యాలయం

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

తేది: 7-7-1965

దిగువ అంశముల చర్చించుటకు దారుషఫా హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 13-7-1965 మంగళవారం పా॥ 3-00 గంటలకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రాబోవు సమావేశం జరుపబడును.

ఎజెండా నెం. 60 తేది 14-5-1965 యొక్క 5 నుండి 8, 12 నుండి 29 31 నుండి 42 అంశములు.

ఎజెండా నెం: 61 తేది 22-5-1965 యొక్క 45 నుండి 47 అంశములు

కార్యదర్శి